# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.03-11-2018 శనివారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.25-10-2018. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/317- ది.13-08-2018 సోమవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/318- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/319- విజయవాడ నగర పరిధిలో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ విజయవాడ నగరమును కాలుష్యరహిత నగరముగా తీర్చిదిద్దుటకు పెట్రోలియం నేచురల్ గ్యాస్ మరియు కంప్రెస్డు నేచురల్ గ్యాస్ (PNG & CNG) సదుపాయములు కల్పించుటకు 4 ప్రదేశములు (1) ప్రియదర్శినీ కాలనీ, భవానీపురం, 36.00 చ.గ.లు (2) మునిసిపల్ పార్కు స్థలములో RTC కాలనీలో 36.00 చ.గ.లు (3) లబ్బీపేట నందలి వాటర్ ట్యాంక్ స్థలములో 36.00 చ.గ.లు (4) NSC Bose Nagar, కుందావారి కండ్రిక, లే-అవుట్ ప్లాట్ నెం.376 నందు 36.00 చ.గ.ల స్థలములు కేటాయించవలసినదిగా కోరినారు. అందుపై ఎ.పి. మునిసిపాలిటీస్ రెగులేషన్ ఆఫ్ ఎక్స్ పెండిచర్ రూల్స్-1968 రూల్ నెం.12(2) ప్రకారం స్థలం అప్ సెట్ వాల్యూ ప్రస్తుత మార్కెట్ విలువపై 10% గా నిర్ణయించి లీజుకి ఇవ్వవచ్చును. అయితే లీజుదారైన భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయివున్నందున వారు 5% మార్కెట్ విలువపై లీజుకు ఇవ్వవలసినదిగా కోరినారు. ది.08-06-2018 తేదీ గల కమీషనరు గారి ఉత్తర్వుల నందు 5% మార్కెట్ విలువపై కౌన్సిల్ వారి అనుమతికి లోబడి కేటాయించుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

అందుపై దిగువ తెలిపిన ప్రదేశములలో స్థలములు ఈ క్రింది షరతులకు లోబడి లీజుపై కేటాయించుటకు అనుమతించడమైనది.

1. కౌన్సిల్ వారి అనుమతికి లోబడి మంజూరు చేయడమైనది. అనుమతి పొందిన ఏజన్సీ వారి ఉత్తర్వులలో తెలియపరచబడిన స్థలములకు 1) ప్రియదర్శిని కాలనీ, భవానీపురం, 36.00 చ.గ లకు గాను రూ.47,355/- 2) మునిసిపల్ పార్కు స్థలము లో ఆర్.టి.సి. కాలనీలో 36.00 చ.గ లకు గాను రూ.1,04,181/-

3) లబ్బీపేటలో వాటర్ ట్యాంక్ స్థలము, 36.00 చ.గ లకు గాను రూ.1,04,181/-
4) NSC బోస్ నగర్, కుందావారి కండ్రిక లో 36.00 చ.గ లకు గాను రూ.21,310/-
ముందుగా చెల్లించి అగ్రిమెంటు లోనికి ప్రవేశించవలయును.

2. తదుపరి అనుమతి విజయవాడ నగరపాలక సంస్థ వారు అప్పటి నియమ నిబంధనలకు అనుగుణముగా మంజూరు చేయబడును.
3. విజయవాడ నగరపాలక సంస్థ వారి స్థలములకు లీజుదారు ఎటువంటి నష్టము కలుగజేయరాదు.
4. విజయవాడ నగరపాలక సంస్థ వారు 30 రోజుల ముందస్తు నోటీసు ద్వారా లీజును రద్దు చేయు అధికారము కలిగియుందురు.

అందుపై విజయవాడ నగర పరిధిలో భాగ్యనగర్ గ్యాస్ కంపెనీ వారికి PNG & CNG సదుపాయములు కల్పించుటకు పైన పేర్కొనిన నాలుగు ప్రదేశముల యందు లీజు పద్దతిపై కేటాయించుటకుగాను కౌన్సిల్ వారి అనుమతికి లోబడి 5% మార్కెట్ విలువపై సంవత్సర కాలమునకు కేటాయించుటకు తీసుకున్న ఆఫీసు చర్యను రాటిఫై చేయవలసినదిగా కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-119817/2018)

*(కౌన్సిల్ వారి తీర్మానము నెం.314, తేది.13-08-2018 నందు వాయిదా వేయడమైనది.)*

4/320- డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారు సర్క్యులర్ నెం. C.No.6018/2015-B4, తేది:15-04-2018 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 14వ ఆర్థిక సంఘ నిధులు 2017-2018 వ సంవత్సరమునకు గాను మొత్తము **రూ.78,75,73,828.00** విడుదల చేయుట జరిగినది. వాటి నుంచి IEC Activities (1%) **రూ.78,75,738.00** Capacity Building (1%) **రూ.78,75,738.00** అమృత్ పథకమునకు నగరపాలక సంస్థ వాటా క్రింద **రూ.61,82,00,000.00** కేటాయించుచూ మిగిలిన **రూ.15,36,22,351.00నకు** వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) తయారు చేయవలసినదిగా కోరియున్నారు.

డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి నిబంధనలను అనుసరించి నగరములోని మూడు నియోజక వర్గముల పరిధిలోని నీటి సరఫరా, మురుగునీటి పారుదల మరియు రోడ్లకు సంబంధించిన ఈ క్రింది తెలిపిన పనులను ప్రాధాన్యతా క్రమములో గుర్తించి ఆమోదము కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Est. Amount |
|---|---|---|
| 1 | Providing sewer lines in left over gaps in Circle-I area. | 4,34,60,352.00 |
| 2 | Supply, Erection and commissioning of clear water pump sets & panel board and Transformer with all accessories at 5MGD Plant in Head Water Works. | 1,73,04,000.00 |
| 3 | Replacement of Sluice Valves & Non-Return Valves in Head Water Works. | 26,96,000.00 |
| 4 | Providing and raising the various sizes of existing water supply distribution pipe lines passing across the culverts in different locations in circle.1 area. | 70,00,000.00 |
| 5 | Replacement of existing DI pumping main with 315mm dia HDPE Sewer UGD Pumping main from Ayodhya Nagar Sump to Devi Nagar Sump. | 60,00,000.00 |
| 6 | Replacement of existing AC Water Supply Pipe Lines with HDPE Water Supply pipe lines at various places in 42, 44, 45 & 51 divisions in Works division-II area. | 41,00,000.00 |
| 7 | Replacement of existing AC Water Supply Pipe Lines with HDPE Water Supply pipe lines to various places in 54, 55, 56, 57, 58 & 59 Divisions in Works division-II area. | 1,44,00,000.00 |
| 8 | Improvement to roads in Bankapallivari street, Chalasani Venkata Krishnaiah Street and Kadiyala vari street in 19th division. | 57,99,000.00 |
| 9 | Improvement to roads in Prakasam Road and Congress Office road in 21th division. | 78,63,000.00 |
| 10 | Providing 200 & 250 mm dia Pumping main from Gulammohiddin Nagar to 200KL GLSR Nimmathota centre hill area (opposite Metro Whole sale mart) in 19th | 75,00,000.00 |
| 11 | Providing 50mm, 80 mm & 100 mm dia G.I Distribution pipe lines to Nimmathota centre hill area (opposite Metro Wholesale mart) in 7th & 19th Division at Work division-3 area. | 40,00,000.00 |
| 12 | Supply and Erection of 30HP Mono Block Pump Sets, Panel board and necessary accessories at Gullammohiddin Nagar ELSR for filling of 200KL GLSR opposite Metro hill area in 19th Division at Work division - 3 area . | 10,00,000.00 |
| 13 | Supply, delivery and erection of 10HP, 20HP Non Clog Submersible Sewage pump set including ancillary items, like panel board connecting mains cables and valves etc., at Pandaripuram D.P. Station in circle-3 area | 20,00,000.00 |
| 14 | Providing Water Supply Distribution pipe lines and Drain crossing pipes at various places in 2nd, 8th Divisions in Works division-III area. | 95,00,000.00 |
| 15 | Replacement of existing damaged 600 mm dia UGD DI pumping main from Satyanarayana Nagar 2nd Cross Road to Tagore Road in Ramalingeswara Nagar Katta in 14th division in Work Division - III. | 2,10,00,000.00 |
| | | **15,36,22,352.00** |
| | IEC Activities | 78,75,738.00 |
| | Capacity Building | 78,75,738.00 |
| | ULB Matching Contribution under Amrut Scheme | 61,82,00,000.00 |
| | **Total** | **78,75,73,828.00** |

కావున 2017-18 సంవత్సరమునకు 14వ ఆర్థిక సంఘము ద్వారా కేటాయించబడిన **రూ.15,36,22,351.00** నిధులతో పైన తెలిపిన **15 పనులకు** ఆమోదము కొరకు మరియు

ఇతరములు IEC Activities **రూ.78,75,738.00**, Capacity Building **రూ.78,75,738.00** అమృత్ పథకమునకు నగరపాలక సంస్థ వాటా క్రింద కేటాయించిన **రూ.61,82,00,000.00**లతో మొత్తము **రూ.78,75,73,828.00నకు** వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.CDB-141490/2015)

5/321- విజయవాడ నగర పరిధిలోని, వాంబే కాలనీ నందు JnNURM పథకము క్రింద ఇండివిడ్యువల్ ఇళ్ళు నిర్మించగా మిగిలివున్న క్రాస్ బిట్స్ నిరుపయోగముగా ఉన్నందున, గౌరవ.మేయరు గారు సదరు ప్లాట్ల విషయమై గవర్నమెంటు వారికి లేఖ వ్రాయగా, అందుపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు వారు వారి మెమో నెం.1405084/UBS/2018, Dt:26-06-2018న మేయరు గారి అభ్యర్ధనపై తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా సూచించియున్నారు.

ఇందుపై సమర్పించునదేమనగా, వాంబే కాలనీ దక్షిణం వైపున 60 అడుగుల రోడ్డు ప్రక్కన E, F మరియు G బ్లాకులు మరియు వాంబే కాలనీ ఉత్తరం వైపున 50 అడుగులు రోడ్డు ప్రక్కన F మరియు G బ్లాకుల వద్ద వున్న (1) 100 చ.గ.ల లోపు వున్న 72 మునిసిపల్ ఖాళీ స్థలములు జాబితా 1 గాను మరియు (2) 100 చ.గ.ల పైబడిన స్థలములు 13 నెంబర్లను 2వ జాబితాగా తయారు చేయటమైనది. అందు 200 చ.గ.ల పైగా గల స్థలములను మినహాయించి మిగిలిన స్థలములు టెండర్–కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్ముటకు తగిన చర్యలు తీసుకొనుటకుగాను సదరు అంశమును కౌన్సిల్ వారి ముందుంచగా, కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.6, తేది:23-01-2014 నందు పై తెలిపిన క్రాస్ బిట్స్ ను టెండర్–కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మకం చేయుటకు ఆమోదించియున్నారు.

ప్రభుత్వం వారు గతంలో జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.419 యం.ఏ., ది.13.08.96 నందు మున్సిపాలిటీ లలో ఆదాయం పొందుటకు ఎటువంటి ఉపయోగం లేని మున్సిపల్ ఖాళీ స్థలాలను టెండర్–కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా అమ్మకం చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు నిధులను మంచినీటి సప్లై, పార్కులు, ప్లే గ్రౌండ్స్ అభివృద్ధికి ఉపయోగించవలసినదిగా సూచించియున్నారు. డి.ఎం.ఏ. వారి సర్క్యులర్ నెం.14821/96/93, తేది:31-08-96 నందు పై విషయమై చర్యలు తీసుకొనుటకు ఈ దిగువ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయవలసినదిగా కోరినారు.

<u>కమిటీ:-</u>

1) జాయింట్ కలెక్టర్

2) రీజనల్ డైరెక్టర్-కం-అప్పిలేట్ కమీషనరు

3) రీజనల్ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్

4) కమీషనరు

కావున జాబితా 1 లోని 100 చ.గ.ల లోపు ప్లాట్లు 72 మరియు జాబితా 2 నందలి 200 చ.గ.ల లోపు 124 చ.గ.ల స్థలము ఒక్కింటిని కలపి మొత్తము 73 స్థలములను

టెండర్–కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(ఆర్.సి.G1-137800/2013)

6/322- విజయవాడ నగర పాలక సంస్థ నందు JnNURM-BSUP ప్రాజెక్ట్స్ క్రింద 28,152 గృహములు G+3 అంతస్తులు నిర్మించుటకు మంజూరు చేయబడినది. స్థల లభ్యతను బట్టి నగరపాలక సంస్థ వారికి చెందిన స్థలముల యందు మరియు జిల్లా కలెక్టర్ గారు గొల్లపూడి, జక్కంపూడి గ్రామ రైతుల నుండి 60:40 నిష్పత్తిలో సేకరించి, ఆపై నగరపాలక సంస్థకు బదలాయించబడిన స్థలములలో 18,176 గృహములు నిర్మాణం చేపట్టుట జరిగినది. అందులో ఇప్పటివరకు 13,664 గృహములను పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయించడము జరిగినది.

ది.18-04-2016న ప్రిన్సిపల్ సెక్రటరీ, MA&UD వారు క్షేత్ర స్థాయి పరిశీలనలో నిర్మాణము ప్రారంభించబడి ఇంకను అసంపూర్తిగా వివిధ దశలలో నిర్మాణము నిలిచివున్న 4,512 ఇళ్ళను JnNURM మిషన్ కాలము పూర్తి కాబోయేలోపు నిర్మాణములు పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు 4,512 గృహములను పూర్తి చేయుటకు అప్పటి SSR ప్రకారము రూ.117.92 కోట్లు అంచనాలు తయారు చేయటమైనది. నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ మొత్తమును వడ్డీలేని ఋణము క్రింద మంజూరు చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారిని ది.18-04-2016 గల ఈ కార్యాలయం లేఖ ద్వారా కోరడమైనది.

అందుపై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ఉత్తర్వులు నెం.G.O.Ms.No.221 MA&UD (UBS) Dept., తేది.29-08-2016 ద్వారా రూ.100.00 కోట్లను HUDCO వారి యెద్ద నుండి ఋణముగా పొంది సదరు గృహములను పూర్తి చేయవలసినదిగా అనుమతించడమైనది. సదరు ఆదేశముల ననుసరించి ఋణము పొందు నిమిత్తము కౌన్సిల్ వారికి నివేదించగా, కౌన్సిల్ వారి తీర్మానము నెం.95/444, తేది.25-11-2016న HUDCO వారి నుండి రూ.100.00 కోట్లు ఋణము పొందుటకు ఆమోదించియున్నారు. ఈ మధ్య కాలములో పురోగతిలో వున్న 512 ఇళ్ళను పూర్తిచేసి 2016 కృష్ణా పుష్కరములలో నగర అభివృద్ధి కొరకు ఇళ్ళను తొలగించిన వారికి కేటాయించడమైనది.

ప్రస్తుతము నిర్మాణము జరుగుచున్న 864 (ఫేజ్-1 లో 96, ఫేజ్-3 లో 768) గృహములను లబ్దిదారుని వాటాగా చెల్లించవలసిన మొత్తముల నుండి పూర్తి చేయడమైనది. మిగిలిన మరియు వివిధ దశలలో నిర్మాణము ఆగి వున్న 3136 (ఫేజ్-1 లో 832, ఫేజ్-3 లో 1920, ఫేజ్-4 లో 384) గృహములు పూర్తి చేయుటకు 2016-17 SSR రేట్లతో GST పన్నులను కలుపుకొని అంచనాలను తయారు చేయగా మొత్తము రూ.156.095 కోట్లు అవసరమై యున్నది. మరియు ప్రస్తుత అంచనాల ననుసరించి ఒక్క ఇంటి నిర్మాణమునకు అంచనా విలువ రూ.5,22,000/-లు అగుచున్నది. ప్రభుత్వము వారి G.O.Ms.No.1033 MA, dt.21-07-2009 ననుసరించి ప్రస్తుత అంచనా

విలువలో లబ్ధిదారుని వాటా 30 శాతము క్రింద రూ.1,56,600/-లు లబ్ధిదారుడు చెల్లించవలసి యున్నది.

గతంలో కౌన్సిల్ వారి తీర్మానం నెం.1/237, తేది.23-01-2014 ప్రకారము ఫేజ్-1, ఫేజ్-2 లలో నిర్మించిన గృహములకు అప్పటి పెరిగిన రేట్లపై తయారు చేసిన అంచనా ప్రకారము లబ్ధిదారుని వాటా రూ.39,600/- ల నుండి రూ.66,000/-లుగా పెంచబడినది. అదేవిధముగా ఫేజ్-3, ఫేజ్-4 లలో నిర్మించబడిన గృహములకు ప్రభుత్వము వారు లబ్ధిదారుని వాటా క్రింద రూ.66,000/-లుగా నిర్ణయించబడినది.

నిర్మాణములు ప్రారంభించి వివిధ దశలలో అసంపూర్తిగా ఆగిన 3,136 గృహములను పూర్తి చేయుటకు అవసరమైన రూ.156.095 కోట్ల మొత్తమును ప్రభుత్వము వారు ఉత్తర్వులు G.O.Ms.No.861 MA&UD (UBS) Dept., dt.11-12-2017 నందు మంజూరు చేయుచూ రూ.100.00 కోట్ల ఋణమును హడ్కో వారి నుండి కాకుండా ఏదైనా బ్యాంకు / ఇతర ఆర్థిక సంస్థల నుండి ఋణము ద్వారా పొంది మిగిలిన అంచనా మొత్తమును లబ్ధిదారులుచే చెల్లించవలసిన వాటా నుండి పొందుటకు ఆదేశములు జారీ చేసియున్నారు. కావున లబ్ధిదారుని వాటాగా గృహము ఒక్కొంటికి ప్రస్తుతము వసూలు చేయుచున్న రూ.66,000/-లను, పెరిగిన అంచనా మొత్తము ననుసరించి అనగా రూ.1,56,600/-లు లబ్ధిదారుడు చెల్లించవలసియున్నది. సదరు పెంచిన లబ్ధిదారుని వాటా మొత్తము, 3136 గృహములకు రూ.49.11 కోట్లు, ఋణముగా పొందు రూ.100.00 కోట్లు మరియు గతములో గృహములు కేటాయించబడిన లబ్ధిదారులు చెల్లించు వాటా ధనము మొత్తముతో వివిధ దశలలో అసంపూర్తిగా ఉన్న 3136 గృహముల నిర్మాణములను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించుటకు వీలు కలుగును.

కాన, పైన పేర్కొనిన కారణముల ననుసరించి లబ్ధిదారుని వాటా మొత్తమును రూ.66,000/- లు నుండి రూ.1,56,600/- లు పెంచుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E12-10196/2006)

7/323- శ్రీ డి.ఉమామహేశ్వరరావు, నీటి పారుదల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నెం. 744/J3/2015, ది.28-07-2015 లో ఏషియన్ గేమ్స్ నందు విలువిద్యలో కాంస్య పతకము సాధించిన కుమారి జ్యోతి సురేఖ గారు బృందావన్ కాలనీలో 500.00 చ.గ ఖాళీ నివేశన స్థలమును కేటాయించవలసినదిగా కోరినారని సదరు అర్జీని పరిశీలించి తగు చర్య తీసుకొనవలసినదిగా కోరినారు.

అందుపై కుమారి జ్యోతి సురేఖ గారు వాసవీనగర్ కాలనీ, 9 వ డివిజన్, అక్కినేని కుటుంబ రావు పార్కు ప్రక్కన గల స్థలములో కేటాయించవలసినదిగా వారి అర్జీలో ది.21-12-2017న కోరియున్నారు.

అర్జున్ అవార్డు గ్రహీత కుమారి జ్యోతి సురేఖ గారు కోరిన స్థలము పటమట గ్రామము ఎల్.పి. నెంబరు 318/78 నందలి ఖాళీ స్థలముగా ఓపెన్ స్పేస్ అయి వున్నదని టౌన్ సర్వేయరు గారు తెలియజేసియున్నారు.

జి.ఓ.ఎం.ఎస్. నెం.72 ఎం.ఏ, ది.20-02-2002 ప్రకారము రిజర్వుడ్ ఓపెన్ స్పేస్ లను ఇతర ఉద్దేశ్యములకు కేటాయించరాదని అంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఆదేశించివున్నారు.

అందుపై కుమారి జ్యోతి సురేఖ గారికి స్థల కేటాయింపు విషయమును గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచగా కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.95, తేది.11-04-2018 నందు "సదరు స్థలము కార్పోరేషన్ పరిధిలో లేదని సి.ఆర్.డి.ఏ వారి పరిధిలో వున్నదని తెలియజేయడమైనది" అని తీర్మానించియున్నారు.

గౌరవ కౌన్సిల్ వారి తీర్మానముపై  టౌన్ సర్వేయరు గారు సి.ఆర్.డి.ఏ పరిధిలోని అప్రూవుడ్ లే-అవుట్లు నందలి open space లు అన్నియూ ఆ గ్రామము లేక పట్టణమునకు చెందిన పంచాయితీలు లేక మున్సిపాలిటీలు మరియు నగరపాలక సంస్థకు చెంది వారి స్వాధీనములో అభివృద్ధి చేయుట జరుగునని తెలియజేసియున్నారు.

కావున కుమారి జ్యోతి సురేఖ గారికి 500 చ.గ స్థలమును కేటాయించు విషయమై తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి7-112611/2017)

8/324- జి.ఓ.నెంబర్ 6, I & CAD (P.W – C.A III) డిపార్టుమెంటు, తేది.27.01.2014 ఇరిగేషన్ గ్రాంటు క్రింద విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో బుడమేరుకు అనుసంధానించు అవుట్ ఫాల్ డ్రెయిన్లు నిర్మాణమునకు రూ.47.52 కోట్లు మంజూరు చెసియున్న ప్రభుత్వ ఉత్తర్వులు, మరియు అందునుండి పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.2416.28 లక్షల అంచనా విలువలతో 07 పనులు చేపట్టుటకుగాను ఆమోదించియున్న కౌన్సిల్ వారి తీర్మానం నెం.21/127, ది.05.08.2015 చదవడమైనది.

మంజూరు కాబడిన పనులు నిమిత్తము అగు ఖర్చు రూ.2181.81 లక్షలు పోను ఇంకను రూ.234.47 లక్షలు మిగులు నిధులు ఉన్నవి. ఈ మిగులు నిధులతో ముంపునకు గురి అగు ప్రాంతములలో మరికొన్ని అవుట్ ఫాల్ డ్రెయిన్లు నిర్మించుటకు ప్రతిపాదింపబడినది. 29వ డివిజన్ ఐరన్ యార్డ్ ప్రాంతంలో అవుట్ ఫాల్ డ్రెయిన్ లేక ముంపునకు గురి అగుచున్నందున "29 వ డివిజన్, మెయిన్ రోడ్, పశ్చిమ భాగమున ఆర్.సి.సి అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించుటకు" గాను రూ.82.30 లక్షల అంచనా విలువతో ప్రతిపాదింపబడిన పనికి పరిపాలన మంజూరు కొరకు మరియు దీనిపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.No.E6-129527/2018)

9/325- విజయవాడ నగరపాలక సంస్థలో గల 53వ డివిజన్ 30వ బ్లాక్ ఎదురుగా గల G+3 హౌసింగ్ కాలనీ నందు 1000 కె.ఎల్.కెపాసిటీ రిజర్వాయర్ నిర్మించుటకు 14వ ఆర్థిక ప్రణాళిక 2015-16 ఫేజ్-2 లో రూ.290.00 లక్షలకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్

డెవెలప్మెంటు అథారిటీ వారు ప్రొసీడింగ్స్ నెం.9431/2016-B4, ది.21-01-2017 తేదీన మంజూరు పరిపాలన ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రిజర్వాయరు నిర్మాణము చేపట్టబడి పని పూర్తి కావచ్చుచున్నది. నిర్మాణము రూ.200.98 లక్షల ఖర్చుతో పూర్తి అగును. రిజర్వాయరును వాడుకలోకి తెచ్చుటకు పంపింగ్ మెయిన్ మరియు డిస్ట్రిబ్యూషన్ పైపు లైన్లను నిర్మించవలసియున్నది. డిస్ట్రిబ్యూషన్ పైపు లైన్లకు అమృత స్కీమ్ ద్వారా చేపట్టుటకు పతిపాదించుట జరిగినది. కానీ పంపింగ్ మెయిన్ ఏర్పాటుకు రూ.88.00 లక్షలు కావలసియున్నది. రిజర్వాయరు నిర్మించుటకు మంజూరు కాబడిన రూ.290.00 లక్షలతో మిగిలిన నిధులు రూ.89.02 లక్షల నుండి పంపింగ్ మెయిన్ నిర్మాణము చేయుటకు రూ.88.00 లక్షలతో అంచనా తయారు చేయడమైనది.

**<u>వివరములు:</u>**

| | |
|---|---|
| మంజూరు అయిన మొత్తము | రూ.290.00 లక్షలు |
| రిజర్వాయరు నిర్మాణమునకు అగు ఖర్చు | రూ.200.98 లక్షలు |
| మిగిలిన మొత్తము | రూ.89.02 లక్షలు |

| *పని పేరు* | *అంచనా మొత్తం* |
|---|---|
| Providing pumping main from Ajith Singh Nagar Fly-over to ELSR at G+3 Housing in 53rd division. | Rs.88.00 Lakhs. |

కావున, సదరు పైన పేర్కొనబడిన పంపింగ్ మెయిన్ ఏర్పాటుకు అగు అంచనా విలువ రూ.88.00 లక్షలను రిజర్వాయరు నిర్మాణమునకు అయిన ఖర్చు పోగా మిగిలిన రూ.89.02 లక్షలు నిధుల నుండి పని చేపట్టుటకు మరియు గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిపై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.E11-134578/2016)

10/326- ప్రభుత్వము వారు రివైజుడు పే స్కేల్, 2015 ననుసరించి ది. 02-06-2014 నుండి ది.31-03-2015 వరకు ఉద్యోగులకు మరియు పింఛనుదారులకు చెల్లించవలసిన బకాయిలను ఈ క్రింది తెలిపిన విధముగా చెల్లించుటకుగాను జి.ఓ.యం.ఎస్.నెం.98, తేది.26-06-2018 ఉత్తర్వులు జారీ చేసినారు.

- GPF ఖాతాలు కలిగిన ఉద్యోగులకు ది.02-06-2014 నుండి ది.28-02-2015 వరకు 9 నెలలు బకాయిలు సంబంధిత ఖాతాలలో జమ చేసి, మార్చి-2015 వ బకాయిని నవంబర్-2018 నెలలో నగదు రూపంలో చెల్లించుటకు మరియు మార్చి-

2019వ లోపు పదవీ విరమణ చేయు ఉద్యోగులకు బకాయిలను నవంబర్-18 నెలలో నగదు రూపములో చెల్లించుటకు,

- కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (CPS) ఉద్యోగులకు జూలై, 2018 వ నెలలో వారి వారి PRAN అకౌంట్స్ కు (10%) మొత్తమును ప్రభుత్వ కంట్రిబ్యుషన్ తో జమ చేసి మిగిలిన తొంబై శాతం (90%) సెప్టెంబరు1, అక్టోబరు 1 మరియు నవంబర్ 1 వ తేదీ, 2018 నగదు రూపములో మూడు వాయిదాలలో చెల్లించుటకు,
- పింఛనుదారులకు, పది నెలల బకాయిలను సెప్టెంబరు1 , అక్టోబరు 1 మరియు నవంబరు1, 2018 నెలల్లో మూడు సమాన వాయిదాలలో నగదు రూపములో చెల్లించుటకు.

సదరు జి.ఓ.ను రికార్డు చేయుటకు మరియు దీనిపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (G.O. కాపీని జత చేయడమైనది)

(C1-120905-15 E.No-18700)

11/327- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్.నెం.150, తేది.17-09-2018లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 24.104% నుండి 25.676% వరకు పెంచుతూ, తేది.01-07-2017 నుండి తేది.31-08-2018 వరకు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమ చేయుటకుగాను మరియు తేది.01-09-2018వ నెల జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డు చేయుటకు మరియు దీనిపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (G.O. కాపీని జతచేయడమైనది)

(C1-120905-15 - E.No-18700)

12/328- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.ఎస్. నెం.154, తేది.20-09-2018 నందు పింఛనుదారులకు పింఛనుపై చెల్లించు డియర్ నెస్ అలవెన్సును ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింప చేయుచూ ఉత్తర్వులను జారీ చేసినారు.

1. 2015 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 24.104% నుండి 25.676% వరకు పెంచుతూ,
2. 2010 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 102.70% నుండి 105.288% వరకు పెంచుతూ,
3. 2004 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 240.210% నుండి 243.978% వరకు పెంచుతూ,

4. 1999 పి.ఆర్.సి. ప్రకారము పింఛను పొందు పింఛనుదారులకు 238.856% నుండి 242.128% వరకు పెంచుతూ,

సదరు డియర్ నెస్ అలవెన్సును పెంపుదలను తేది.01-07-2017 నుండి తేది.31-08-2018 వరకు బకాయిలను పింఛనుదారులకు సెప్టెంబర్, 2018 నెలకు సంబంధించి అక్టోబర్, 2018 నెలలో చెల్లించు పింఛనుతో పాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యం.ఎస్. నెం.154, తేది.20-09-2018 నందు సూచించినట్లు డియర్ నెస్ అలవెన్సును విజయవాడ నగర పాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లకు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయుటకు మరియు దీనిపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది. (G.O. కాపీని జతచేయడమైనది) (Rc.C11-135320/2015).

13/329- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవెలప్మెంట్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు G.O.Rt.No.837, తేది.04-09-2018 నందు అవుట్ సోర్సింగ్ / కాంట్రాక్టు పద్ధతిపై స్థానిక పట్టణ సంస్థ లందు పని చేయుచూ మరణించిన వర్కర్ల యొక్క మట్టి ఖర్చులను రూ.10,000/-లు నుండి రూ.15,000/-లు పెంపుదల చేయుచూ ఉత్తర్వులు జారీ చేసినారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు G.O.Rt.No.837, తేది.04-09-2018 ననుసరించి అవుట్ సోర్సింగ్ / కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచూ మరణించిన వర్కర్లకు మట్టి ఖర్చులు రూ.15,000/-లు చెల్లించు విషయముపై ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము మరియు అమలుపరచుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C6-134199/2018)

14/330- శ్రీమతి యం.జయశ్రీ, మ్యూజిక్ టీచర్, B.S.R.K. MCH స్కూల్ నందు పని చేయుచూ అనారోగ్య కారణముల దృష్ట్యా తేది.30-11-2018 నుంచి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఆఫీసు వారు ది.19-09-2018న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణ విషయమై పునరాలోచించు నిర్ణయం తీసుకోవలసినదిగా తెలియజేయగా ది.27-09-2018 తేదీ గల ఆమె లేఖలో శ్రీమతి యం.జయశ్రీ, మ్యూజిక్ టీచర్, B.S.R.K. MCH స్కూల్, తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు పునరాలోచన చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకున్న కారణముగా తనని స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున శ్రీమతి యం.జయశ్రీ, మ్యూజిక్ టీచర్, B.S.R.K. MCH స్కూల్ గారి అభ్యర్ధనను పరిగణనలోనికి తీసుకొని ది.30-11-2018 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన సూచనను చదవటమైనది.

(Rc.K3-133149/2018)

15/331- 14వ ఆర్ధిక సంఘం ద్వారా పెర్ఫార్మన్స్ గ్రాంట్ క్రింద, నిధులు పొందుటకు, అమలు చేయవలసిన మూడు నిబంధనలలో సర్వీస్ లెవెల్ బెంచ్ మార్కింగ్ ఒకటి. డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారి Lr.No.8774/2016/B4, ది.26-09-2018 నందు 4 సర్వీస్ సెక్టారులకు సంబంధించి అనగా Water Supply, Sewage Management, Solid Waste Management & Storm Water Drainage Sector లలో 2018-19 సంవత్సరమునకు లక్ష్యములు (Targets) నిర్ణయించుకొని సదరు Sevice Level Benchmarks ను కౌన్సిల్ వారి ఆమోదము పిదప, జిల్లా గెజిట్ లో ప్రచురించి, గెజిట్ ప్రతిని పంపవలసినదిగా కోరియున్నారు.

సదరు ఆదేశముల ప్రకారం, 4 సర్వీస్ సెక్టారులలో పూర్తి చేయవలసిన లక్ష్యములను అనగా Service Level Standards – Notification format (2018-19) ను తయారు చేయడమైనది. వాటిని కౌన్సిల్ వారి ఆమోదము పొందుటకు గాను, పిదప జిల్లా గెజిట్ లో ప్రచురించి డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు వారికి పంపుటకు కొరకు మరియు దీనిపై గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిపై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.CDB-141490/2015)

**శ్రీ మతి అవుతు శ్రీశైలజ**, 59వ **వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

16/332- స్థానిక 59వ డివిజన్ లో L&T వారు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించుటకు కాలువ త్రవ్వి పనులు నిదానంగా చేయుచుండగా సుభాష్ చంద్రబోస్ నగర్ Plot No.2964 యింటి యందు నివాసం ఉంటున్న నామాల అప్పన్న, నామాల సుజాత దంపతుల కుమారుడు నామాల రాజ్ పాల్ (7 సం.) అనే బాలుడు ప్రమాదవశాత్తూ ఆ పంటకాలువలో పడి ది.26-07-2018 తారీఖున మరణించినాడు. వారు కడు పేదవారు. కావున వారికి జరిగిన అన్యాయానికి మన నగరపాలక సంస్థ తరపున ఆ కుటుంబానికి జక్కంపూడి లేదా వాంబేకాలనీలో కట్టుచున్న ఒక గృహాన్ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్**, 14వ **వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

17/333- విజయవాడ నగరపాలక సంస్థపై దాఖలు చేయబడిన వివిధ రకాల కోర్టు కేసులు ప్రధమ భాగం అధికారుల అశ్రద్ధ వలన వేయబడిన కేసులుగా ఉన్నందున తద్వారా మునిసిపల్ కార్పోరేషన్ ఆదాయానికి నష్టం వాటిల్లుచున్నందున నష్ట నివారణకు తగు చర్యలు కమీషనర్ గారిని తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి**, 52వ **వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

18/334- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీపేట కేర్ & షేర్ మునిసిపల్ హై స్కూల్ ఎదురు గల నలభై అడుగులు గల రోడ్డు, G+3 అపార్టుమెంటు బస్ స్టాప్ దగ్గర నుండి తూర్పు వైపున జామతోట వరకు గల రోడ్డుకు స్వర్గీయ "శ్రీమతి ఎరుబోతు అక్కమ్మ" గారి రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

19/335- **52వ డివిజన్ లోని అరుణోదయనగర్ ప్రాంతం నందు SC సోదరులు అధికంగా నివాసం** వుంటున్నారు. ఆ ప్రాంతం నందు దళితుల ఆశాజ్యోతి అయిన డాక్టర్ B.R.అంబేద్కర్ విగ్రహాన్ని ఆ ప్రాంత వాసులు ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చియున్నారు. ఆ ప్రాంతంలో అక్కడ B.R.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

20/336- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట ప్రాంతం నందు మూడు వేల వాంబే ఇళ్ళు పదిహేను వందల G+3 అపార్టుమెంట్స్ గల మొత్తం ప్రాంతానికి తెలుగు జాతి ముద్దు బిడ్డ, పేద ప్రజల పెన్నిధి, బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళల అభివృద్ధికి పాటుబడిన మన అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జ్ఞాపకార్థం 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేటకు "న్యూ రాజరాజేశ్వరీ పేట NTR నగర్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/337- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట ప్రధాన రోడ్డైన డాబాకొట్ల సెంటర్, బుడమేరు వంతెన మీదుగా కుడివైపు పోలీస్ స్టేషన్ మీదుగా G+3 అపార్టుమెంట్ల నుండి పాత రాజరాజేశ్వరీ పేటకు వెళ్ళే రైల్ గేటు వరకు గల రోడ్డుకు స్వర్గీయ "ఎరుబోతు నారాయణ గారి రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

22/338- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట చేపల మార్కెట్ వద్ద గల 4 రోడ్ల కూడలిలో, డాబాకొట్ల నుండి న్యూ రాజరాజేశ్వరీ పేట వంతెన దాటాక 4 రోడ్ల కూడలి వద్ద, G+3 అపార్టుమెంటు వద్ద 4 రోడ్ల కూడలిలో హైమాస్ట్ లైట్ లను మరియు కేర్ & షేర్ స్కూల్ నందు పై తెలిపిన ప్రాంతాల నందు లైట్ లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/339- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట వెళ్ళు మార్గమైన డాబాకొట్ల సెంటర్ వద్ద ఒక ఆర్చి మరియు పాత రాజరాజేశ్వరీ పేట నుండి న్యూ రాజరాజేశ్వరీ పేట వచ్చు మార్గమైన చేపల మార్కెట్ వద్ద ఒక్క ఆర్చి ఈ 2 ఆర్చీలను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్ బి**, 36వ **వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

24/340- స్థానిక 36వ డివిజన్ లో గల 1) దాసరి వీధి 2) ఈఫిన్ వారి వీధి 3) దుర్గయ్య వీధిలో గల రోడ్లను C.C. రోడ్లుగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

25/341- స్థానిక 36వ డివిజన్ నందు పని చేయుచున్న శానిటేషన్ వర్కర్లకు సరైన శానిటరీ పరికరాలు లేక ఇబ్బందిపడుచున్నారు. కావున శానిటరీ పరికరాలు ఇప్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

26/342- స్థానిక రెండవ డివిజన్ లోని NTR Colony యందు ఓపెన్ స్థలం కలదు. దీని యందు యోగా చేసుకొనుటకు, జిమ్ చేసుకొనుటకు ఒక భవనం నిర్మించుకొనుటకు NTR కాలనీ సంక్షేమ సంఘం వారు, కాలనీ పెద్దలు, సీనియర్ సిటిజన్స్ అనేకమంది రిప్రజెంటేషన్ ఇచ్చినారు. కావున, ప్రతిపాదనను అనుమతించవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

27/343- 27వ డివిజన్ లోని RTC Workshop కు వెళ్ళు దారిలో e-seva వెనుక వైపు ఖాళీ స్థలం ఉన్నది. అది కార్పోరేషన్ వారిది. ఈ స్థలం షుమారు 100 చ.గ.లు కలదు. దీనిలో ప్రజలందరికీ ఉపయోగపడేలా కమ్యూనిటీ హాలును నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

28/344- 27వ డివిజన్ లో ప్రతి ఒక్క సందుకు వీధి పేరు, డోర్ నెంబర్లు మరియు డివిజన్ నెంబరు కలిగిన బోర్డులను ప్రతి సందుకూ మొదట ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

29/345- విజయవాడ వాసవి కన్యకాపరమేశ్వరి వారి లే-అవుట్ లో ఉన్నటువంటి స్థలములో Funtime వారికి కేటాయించిన స్థలము 1994 నిబంధనల ప్రకారము కాకుండా కార్పోరేషన్, పాలక పక్షానికి గానీ మరియు నగరపాలక సంస్థ అధికార్లకు గానీ తెలియకుండా వారి సొంతంగా ది.3.1.2013వ తేదీన నిబంధనలు వ్రాసుకొన్నారు. నగరపాలక సంస్థ చట్ట ప్రకారం సదరు స్థలమును స్వాధీనం చేసుకోవలసినదిగా ఈ ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

30/346- 42వ డివిజన్ నందు సాంబమూర్తి రోడ్డు నందు అన్నా క్యాంటీన్ ప్రక్క నుండి కాలువ ఒడ్డున Inox వెనుక వరకు చిన్న చిన్న కొట్లు, కాంప్లెక్స్ కట్టించిన యెడల పేద వారికి వ్యాపారము చేసుకొనుటకు ఉపయోగపడును. అలాగే మన కార్పోరేషన్ కు ఆదాయము కూడా వచ్చును. కావున నగరపాలక సంస్థ తరపున కట్టించవలసినదిగా కోరుచున్నాను.

31/347- 42వ డివిజన్ లోని ఫుట్ పాత్ లు, ఓపెన్ డ్రైన్స్ పై వివిధ రకాల ఆక్రమణలు చేసి వ్యాపారములు చేసుకొనుచున్నారు. వారి వలన ఆ రోడ్లపై వెళ్ళు వారికి తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది. కావున టౌన్ ప్లానింగ్ వారితో ఆక్రమణలు తీసివేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

32/348- 17వ డివిజన్ లో పై.వి.రావు హాస్పటల్ రోడ్డు చివర ఉన్న పార్కులో వర్మి కంపోస్టు పెట్టుట కొరకు బెడ్స్ కట్టారు. వాటిని నిరుపయోగముగా వదిలివేశారు. వర్మి కంపోస్టుని వెంటనే ఉపయోగములోనికి తీసుకురావలెనని స్థానిక కార్పోరేటర్ గా కోరుతున్నాను. అదేవిధంగా పార్కులో Walking Track వేయవలెనని కూర్చోవటానికి 4 బెంచీలు ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదన.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/349- రెండవ డివిజన్ లోని శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ యందు ఖాళీ స్థలం కలదు. ఇందులో యోగా చేసుకొనుటకును, సీనియర్ సిటిజన్స్ కూర్చొని ధ్యానము చేసుకొనుటకు రెండు రూములు తమ సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనుటకు కాలనీ కమిటీ వారు ముందుకు వచ్చినారు గావున ప్రతిపాదనను అనుమతించవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం గారి ప్రతిపాదన:**

34/350- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా, ఉపాధి, విద్యాపరంగా చేయూతనివ్వడం జరుగుతున్నది. ఇప్పటివరకు సదరు కార్పోరేషన్ ద్వారా అనేకమంది ఆర్థికంగా, ఉపాధి, విద్యాపరంగా లబ్ది చేకూర్చడం జరిగింది. విజయవాడ నగరంలో గల ఆర్యవైశ్య సామాజిక వర్గ ప్రజలు మరియు ఆర్యవైశ్య సంఘాల వారు వారికి విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ పరిధిలో ఒక ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మించవలసినదిగా కోరియున్నారు. ఈ భవన సముదాయం చిన్న చిన్న సమావేశములు, శుభకార్యాలకు ఉపయోగపడునని తెలియచేసినారు. ఈ ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణము కోసం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో 47వ డివిజన్ జి.ఎస్.రాజు రోడ్డు వద్ద గల మునిసిపల్ వాటర్ ట్యాంక్ ప్రక్కన రైవస్ కాలువను ఆనుకొని ఉన్న విజయవాడ నగరపాలక సంస్థకి చెందిన ఖాళీ స్థలము ఆర్యవైశ్య కమ్యూనిటీ నిర్మాణమునకు అనువుగా ఉన్నది. ఈ ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణము ఆర్యవైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ నిధులతో గానీ ఆర్యవైశ్య సంఘం వారి సొంత నిధులతో గానీ నిర్మించబడును.

కావున విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణము కోసం 47వ డివిజన్ జి.ఎస్.రాజు రోడ్డు వద్ద గల మునిసిపల్ వాటర్ ట్యాంక్ ప్రక్కన రైవస్ కాలువను ఆనుకొని ఉన్న విజయవాడ నగరపాలక సంస్థకి చెందిన ఖాళీ స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

35/351- విజయవాడ 59 డివిజన్లలో కచ్చా రోడ్లు, రబ్బీస్ రోడ్లు అన్నీ B.T.Roads లేక C.C.Roads వేయుటకు తగిన చర్యలు తీసుకోనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/352- విజయవాడ నగరపాలక సంస్థలో నాలుగు సార్లు కార్పోరేటరుగా చేసిన గౌ. శ్రీ తాజ్ నోత్ దాసు గారు ప్రస్తుతం ఆరోగ్యరీత్యా మరియు ఆర్ధికంగాను చాలా దీన స్థితిలో వున్నారు. వారికి నగరపాలక సంస్థ తరపున నివాస స్థలం గానీ, గృహము గానీ, ఆర్ధికంగా చేయూతనివ్వటం గానీ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/353- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 5వ నెంబరు రహదారి పాత బస్ స్టాండ్, చల్లపల్లి బంగళా, ఆంధ్రా హాస్పటల్ రోడ్డు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నది. దీనిని త్వరితగతిన యుద్ధప్రాతిపదికన రిపేరు చేయవలసినదిగాను మరియు చాలా అంతర్గత రహదారులలో UGD Manholes పాడైపోయి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుచున్నారు కావున వీటిని త్వరగా రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/354- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు, పర్మినెంటు వారికి, ద్వాక్రా గ్రూపులు వారికి మరియు CMEY పనివారందరికీ Dress Code పాటించే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/355- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల హై స్కూల్స్ నందు P.E.T ల కొరత ఉన్నందున 9 మంది P.E.T లను క్రొత్తగా మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

40/356- విజయవాడ నగరపాలక సంస్థలోని బెంజ్ సర్కిల్ నుండి NTR సర్కిల్ వరకు గతములో 120 అడుగులు రోడ్డు వెడల్పు చేయుటకు ప్రతిపాదనలు జరిగియున్నవి. ప్రస్తుతము NTR సర్కిల్ నుండి బందరు రోడ్డు పాత చెక్ పోస్టు సెంటర్ వరకు 120 అడుగులు వెడల్పు చేయవలసినదిగాను మరియు అక్కడి భూ యజమానులకు నేషనల్ హై వేస్ అథారిటీస్ వారి ద్వారా నష్టపరిహారముగా TDR Bonds రూపములో కాకుండా నగదు రూపములో నష్టపరిహారము చెల్లించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

41/357- విజయవాడ నగరపాలక సంస్థలోని 10వ డివిజన్ అయ్యప్పనగర్ లోని గణేష్ రోడ్డును అమృత్ పథకములో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణము చేపట్టటము వలన రోడ్డు మొత్తము పాడైపోయినది. గతములో ఇది కచ్చా రోడ్డు. కావున, దీనిని C.C.Road గా నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించటమైనది.

42/358- 2018-19 విద్యా సంవత్సరము నుండి నగరపాలక సంస్థ ఆధ్వర్యము లోని 10 ఉన్నత పాఠశాలలలో మాతృ భాష ఉర్దూగా గల విద్యార్థులకు ఉర్దూను మొదటి భాషగా నేర్చుకునే అవకాశం కల్పించి, ఉర్దూ బాషా పండితుల పోస్టులు మంజూరు కొరకు ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపి, అప్పటి వరకు విద్యా వాలంటీర్ లచే ఉర్దూ బోధించుటకు ప్రతిపాదించటమైనది.

43/359- నగరపాలక సంస్థచే ప్రతిపాదిత నాలుగు ప్రాధమికోన్నత పాఠశాలలలో ముజఫ్ఫర్ నగర్ ఉర్దూ ప్రాధమికోన్నత పాఠశాల, భ్రమరాంబపురం స్థానిక ప్రజల కోరిక మేరకు ముస్లిమ్ ప్రజలు అధికంగా నివసించే రాణీగారితోట సిమెంట్ గోడౌన్ లోని ప్రాంగణమునకు మార్చి సర్వ శిక్షా అభియాన్ (S.S.A) వారి సహకారంతో అభివృద్ధిపరచుటకు ప్రతిపాదించటమైనది.

44/360- విజయవాడ నగరపాలక సంస్థలోని ఉన్నత మరియు ప్రాధమికోన్నత తెలుగు మరియు ఉర్దూ పాఠశాలలలో స్కూల్ అసిస్టెంట్, ఉర్దూ, తెలుగు భాషా పండితుల పోస్టుల భర్తీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరుతూ ప్రతిపాదించటమైనది.

1) VMC ఉర్దూ పాఠశాల, ఫారూఖ్ నగర్.
2) NM MC ఉర్దూ పాఠశాల, పాత రాజరాజేశ్వరీ పేట.
3) Idgah Mahal MC ఉర్దూ పాఠశాల, చిట్టినగర్.
4) MN MC ఎలిమెంటరీ స్కూల్, భ్రమరాంబపురం.

45/361- విజయవాడ నగరపాలక సంస్థలోని ఉన్నత మరియు ప్రాధమికోన్నత ఉర్దూ పాఠశాలలలో స్కూల్ అసిస్టెంట్, ఉర్దూ భాషా పండితుల పోస్టుల భర్తీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరుతూ ప్రతిపాదించటమైనది.

| | | |
|---|---|---|
| 1) ఉర్దూ పండిట్ | -- | 5 పోస్టులు. |
| 2) ఉర్దూ మాథ్స్ | -- | 3 పోస్టులు. |
| 3) ఉర్దూ సైన్స్ (N.S) | -- | 3 పోస్టులు. |
| 4) ఉర్దూ సైన్స్ (P.S) | -- | 3 పోస్టులు. |
| 5) ఉర్దూ సోషల్ స్టడీస్ | -- | 2 పోస్టులు. |

46/362- విజయవాడ నగరపాలక సంస్థలోని ప్రాధమిక మరియు ప్రాధమికోన్నత పాఠశాల లందు ఈ దిగువ తెలుపబడిన ఉపాధ్యాయ పోస్టులు శాంక్షన్ అయివున్నవి. అయిననూ వీటిని భర్తీ చేయుటలో జాప్యము జరుగుచున్నది. కనుక, త్వరితగతిన భర్తీ చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

| | | |
|---|---|---|
| 1) సెకండరీ గ్రేడ్ టీచర్స్ తెలుగు | -- | 12 పోస్టులు. |
| 2) సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉర్దూ | -- | 8 పోస్టులు. |
| 3) డ్రాయింగ్ టీచర్స్ | -- | 3 పోస్టులు. |

47/363- విజయవాడ నగరపాలక సంస్థలోని వివిధ పాఠశాలలలో SGT గా పని చేయుచున్న ఉపాధ్యాయులకు గత రెండు సంవత్సరములుగా స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతులు ఇవ్వటంలో జాప్యం జరుగుచున్నది. 118 తెలుగు మీడియం SGTలు మరియు ఏడుగురు ఉర్దూ SGT లను స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించటమైనది.

48/364- విజయవాడ నగరపాలక సంస్థలో గతములో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కృష్ణా పుష్కరాలలో పారిశుద్ధ్య సామాగ్రి కొనుగోలు విషయములో లోటుపాట్లు ఉన్నాయని గౌరవ మేయరు గారి ద్వారా మరియు గౌరవ కమీషనరు గారి ద్వారా త్రిసభ్య కమిటీ నియమించటం జరిగింది. దీనిపై సమగ్ర చర్చ జరుపవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

49/365- విజయవాడ కన్యకాపరమేశ్వరి L.P.No.58/79-2/79 మరియు 409/79 R.S.No.145/2A లో కేవలం య.1.25 సెంట్లు ఉన్నందున ఆ స్థలములో ఫన్ టైమ్స్ వారికి నిబంధనలకు విరుద్ధముగా ఇచ్చినారు కాబట్టి ఆ స్థలము నగరపాలక సంస్థకి చెందినది కాబట్టి వెంటనే సదరు స్థలమును స్వాధీనము చేసుకోవలసినదిగా ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

50/366- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట JP Apartments దగ్గర కొద్దిపాటి వర్షానికే UGD లు పొంగి పొర్లుతున్నాయి మరియు రోడ్లన్నీ గుంటలు పడిపోయి వృద్ధులు, వికలాంగులు నడవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి C.C.Road కానీ, తారు రోడ్డు కానీ వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

51/367- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేట ఎర్రకట్ట ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంపు కుడి ప్రక్కన రెటైనింగ్ వాల్ సగం కట్టారు. మిగతా సగం పాత రాజరాజేశ్వరీపేట బస్ స్టాప్ దాకా కట్టిస్తే బాగుంటుంది. ఈ 49వ డివిజన్ లో 15 వేల మంది జనాభా ఉన్నారు. కనీసం ఎటువంటి వాకింగ్ ట్రాక్ కానీ, పార్కు కానీ లేవు. కనీసం ఈ రిటైనింగ్ వాల్ కట్టి, ఒక వాకింగ్ ట్రాక్ కడితే చాలా ఉపయోగంగా ఉంటుంది. లేకపోతే ఎర్రకట్ట మీద ఇళ్ళు కట్టి అమ్మేసుకుంటున్నారు. గతంలో పైపు లైను నిమిత్తము జక్కంపూడిలో ఇళ్ళు ఇచ్చినప్పటికీ ఇక్కడ ఇళ్ళు ఖాళీ చేయకుండా వాటిని అమ్మేసుకుంటున్నారు. కావున, జక్కంపూడిలో ఎవరికైతే ఇళ్ళు కేటాయించినారో వారందరి ఇళ్ళు ఇక్కడ తొలగించి ఆ స్థలమును కాపాడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

52/368- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలందు పని చేయుచున్న ఫుల్ టైమ్ కంటింజెంట్ కార్మికులు షుమారు 15 మంది ది.25-11-1993 నాటికి ఉద్యోగములో

నియమింపబడి వారి సర్వీసు పర్మినెంటు చేయబడకుండా గత 20 సంవత్సరాల పైబడి అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.142 (Finance HR1-Plg & Policy) Department, dt.27-08-2018 ప్రకారం నగరపాలక సంస్థ పాఠశాలలందు పని చేయుచున్న అతి కొద్దిమంది ఫుల్ టైం కాంటింజెంట్ కార్మికుల వేతనాలు సవరించి వారికి తగిన న్యాయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/369- విజయవాడ నగరములో ఇటీవల పడిన వర్షాలకు మురుగు, చెత్త నిల్వలు పేరుకుపోవడంతో మురుగు ప్రవహించక అనేక విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కావున వెంటనే నగరంలో ప్రబలుచున్న విష జ్వరాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

54/370- 37వ డివిజన్ గూడేల పాపయ్య వీధి గొల్లపాలెం గట్టు ప్రాంతం రోడ్డు పూర్తిగా పాడైనది. స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

55/371- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా పెచ్చు ఆదాయం పొందుటకుగాను ప్రైవేటు సంస్థల ద్వారా ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండరు-కమ్-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది. అయితే ప్రభుత్వం వారి నూతన ప్రకటనల పన్ను విధానం ఇంకనూ ఆమోదం పొందియుండలేదు. మరియు క్రొత్తగా స్ట్రీట్ ఫర్నిచర్ (విజయవాడ నగరమునకు ప్రకటనలపై మాస్టర్ ప్లాన్ రూపొందించుట) టెండర్స్ ప్రక్రియ పూర్తి అగుటకు మరియు విధి విధానములు ఫైనలైజ్ చేయుటకు మరికొంత సమయము పట్టును. నగరపాలక సంస్థకు ఆర్థికంగా నష్టం లేకుండా చేయుటకు ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీకే ప్రకటనల పన్ను వసూలు చేసుకొను అధికారమును 2018-19 సంవత్సరమునకు కేటాయించుటకు ప్రతిపాదించడమైనది.

M/s.ప్రకాష్ ఆర్ట్స్ వారి కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2018తో ముగిసినందున ది.01-04-2018 నుండి ది.31-05-2018 వరకు 2 నెలల కాలమునకు నెలకు రూ.1,13,85,528/-లు చొప్పున 2 నెలల కాలమునకు అగు మొత్తము రూ.2,27,71,056/-లపై 11% పెంపుదల చేయుచూ రూ.2,52,75,872/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు పొడిగించుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.90, ది.11-04-2018 ద్వారా ఆమోదించుట జరిగినది. గతములో 6 నెలలకు ఒకసారి చేసిన 11% పెంపుదలపై M/s.ప్రకాష్ ఆర్ట్స్ వారు పెంపుదల సంవత్సర కాలమునకు చేయవలసినదిగా కోరుచూ 04/2018 మరియు 05/2018 నెలలకు కాంట్రాక్టును ఆమోదించుటకు తిరస్కరించినారు. ప్రకటనల పన్ను కాంట్రాక్టు సంవత్సర కాలమునకు M/s.ప్రకాష్ ఆర్ట్స్ వారికి అనగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు నెలకు రూ.1,13,85,528/-లు చొప్పున

సంవత్సర కాలమునకు రూ.13,66,26,336/-లుపై 11% పెంపుదలతో అనగా రూ.15,16,55,233/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

కావున తదుపరి 12 నెలలకు అనగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు సంవత్సరమునకు రూ.15,16,55,233/-లు చొప్పున చెల్లించు పద్ధతిపై M/s.ప్రకాష్ ఆర్ట్స్ వారికి కాంట్రాక్టు కాలమును పొడిగింపు చేయుటకుగాను ఆమోదించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-163030/10)

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.30, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

56/372- 24వ డివిజన్ గంగానమ్మ గుడి రోడ్డులో నూతనముగా కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు జరుగుచున్నవి. గతంలో విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్లుగా పనిచేసిన సందర్భముగా వారు చేసిన సేవలకి గుర్తింపుగా ఊర్మిళా సుబ్బారావు నగర్, అజిత్ సింగ్ నగర్, నటరాజన్ గుల్జార్ మార్గ్, వీరపాండ్యన్ కమ్యూనిటీ హాలు అని నామకరణం చేసి వారి సేవలను గౌరవించడం జరిగినది.

అలాగే ప్రస్తుత కమీషనర్ గారైన శ్రీ జె.నివాస్ గారు చేసిన కృషి ఫలితముగా విజయవాడ నగరపాలక సంస్థకు 10 లక్షల జనాభా కలిగిన నగరాలలో ప్రధమ అవార్డు, భారతదేశంలోని నగరాలలో 4వ స్థానం, అవార్డు స్వచ్ఛ భారత్ పథకం ద్వారా సాధించి దేశ వ్యాప్తంగా నగర ప్రతిష్టను వెలుగొందునట్లు చేసిన సందర్భములో 24వ డివిజన్ లో నూతనముగా నిర్మించుచున్న కమ్యూనిటీ హాలునకు "శ్రీ జె.నివాస్ నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలు" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.31, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

57/373- 49వ డివిజన్ లో పాత రాజరాజేశ్వరీ పేట కంసాలీపేటలో డోర్ నెం.19-5-1 నుండి 19-5-17 వరకు "ధనేకుల కనకమ్మ వీధి" గా స్థానికుల కోరిక మేరకు నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

స్థానికుల సంతకములతో కూడిన లేఖను ఈ ప్రతిపాదనతో జతపరచడమైనది.

**శ్రీమతి దోమకొండ జ్యోతి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.32, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

58/374- 7వ డివిజన్ లోని మొగల్రాజపురం గుమ్మడి ప్రకాశరావు వీధికి అడ్డ రోడ్డు, డోర్ నెం.32-10-6/1D గా గల రోడ్డునకు అక్కడి ప్రజలు కోరిన విధంగా "శ్రీ ఉద్దంటి అప్పారావు గారి వీధి" అని పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.33, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది</u>:-**

59/375- విజయవాడ నగరపాలక సంస్థ 29వ డివిజన్ పరిధిలోని విద్యాధరపురం డోర్ నెం. 3-1-216/30 గల సమీపం లోని ప్రాంత నివాసస్తులు అసోసియేషన్ గా ఏర్పడి సదరు ప్రాంతమునకు "శ్రీలక్ష్మీనగర్" గా నామకరణం చేయమని షుమారు 49 కుటుంబాల వారు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ వినతి పత్రం సమర్పించియున్నారు. కావున, పై తెలిపిన ప్రాంతమునకు "శ్రీలక్ష్మీనగర్"గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీలక్ష్మీనగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సమర్పించిన వినతి పత్రమును ఈ ప్రతిపాదనతో జతపరచడమైనది.

**<u>శ్రీమతి యండి.కరీమున్నీసా, 54వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.34, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది</u>:-**

60/376- 54వ డివిజన్ లో బ్లాకు నెం.84, 85, 86 లలో ముస్లిమ్ ప్రజలు నివసించుచున్నారు. సదరు ప్రాంతములో మదీనా మసీదు ఉన్నది. మసీదు ఉన్న వీధికి "మదీనా మసీదు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.35, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది</u>:-**

61/377- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో గత 20 సంవత్సరముల నుండి నివాసం ఉంటున్న ప్రజల కోరిక మేరకు డోర్ నెం.19-13-14 నుండి 19-13-18/2 వరకు గల వీధికి ఇంతవరకు ఏ పేరు లేనందున, అక్కడి ప్రజలకు మిక్కిలిగా సేవలందించిన వ్యక్తి శ్రీ షేక్ ఇస్మాయిల్ గారి పేరు పెట్టవలసినదిగా కోరినారు. కావున, పైన తెల్పిన డోర్ నెంబర్లకు గల వీధికి "షేక్ ఇస్మాయిల్ వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానికుల సంతకములతో కూడిన లేఖను ఈ ప్రతిపాదనతో జతపరచడమైనది.

**<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.36, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది</u>:-**

62/378- ఊర్మిళానగర్ ప్రాంతములో డోర్ నెం.3/1/291/A రోడ్డులో స్థానికంగా గత 30 సం.ల నుండి రెడ్డి మోహన్ గారు నివసించుచున్నారు. అతని కోరిక మీద స్థానిక ప్రజల ఆమోదంతో

సంతకాలు సేకరించిన వినతి పత్రం ఇచ్చినారు. కావున, "రెడ్డి మోహన్ వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

స్థానికుల సంతకములతో కూడిన లేఖను ఈ ప్రతిపాదనతో జతపరచడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.38, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

63/379- 28వ డివిజన్ పరిధిలోని శివాలయం సెంటర్ నుండి RTC వర్కుషాపు వరకు వెళ్ళే మెయిన్ రోడ్డునకు "తాటికొండ పుల్లయ్యాచారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా కార్పోరేషన్ ద్వారా స్థానిక ప్రజల కోరిక మేరకు కోరుతున్నాను. గౌరవ తాటికొండ పుల్లయ్యాచారి గారు 1980 నుండి ఆ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా ఇల్లు నిర్మించుకొని, కాలనీ అభివృద్ధి కొరకు సహకరించి ఆ ప్రాంతాన్ని స్థానిక ప్రజల అండతో అభివృద్ధి చేశారు. కావున, మన కార్పోరేషన్ ద్వారా పేరు పెట్టుటకు అవకాశం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి బుగాతా ఉమామహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.39, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

64/380- వాంబే కాలనీ "బి" బ్లాకులోని ఖాజా బాబా ఆశ్రమం ఎదురుగా ఉన్న 3 రోడ్ల కూడలికి భారత మాజీ రాష్ట్రపతి అయిన "డా. APJ అబ్దుల్ కలాం గారి చౌక్" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాము. ముస్లిమ్ మైనారిటీలు అధికంగా నివసించే ప్రాంతంలో అబ్దుల్ కలాం గారి పేరు పైన చౌక్ ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో ప్రజలు కోరుచున్నారు. అక్టోబర్-15న అబ్దుల్ కలాం గారి పుట్టిన రోజు సందర్భముగా ఆ రోజున చౌక్ ను ఏర్పాటు చేయవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు మరియు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.40, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

65/381- పటమట 9వ డివిజన్ ఆర్.ఆర్.గార్డెన్స్ లోని వివేకానంద కాలనీ గృహవాసుల సంక్షేమ సంఘం వారు నగర మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు వారి కాలనీకి కార్పొరేటర్ గా పని చేసినప్పటి నుండి ఎనలేని సేవలను అందించుట జరిగినదనీ, ఎంతో వెనుకబడిన ప్రాంతమైన ఆర్.ఆర్.గార్డెన్స్ వివేకానంద కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైటింగ్, పార్కులు అభివృద్ధి చేయుటకు ఎనలేని సేవలు అందించినారని వారు అందించిన సేవలకుగాను వివేకానంద కాలనీ లోని హై స్కూల్ రోడ్డు వద్ద గల పంట కాలువ సర్కిల్ నుండి APIIC కాలనీ సర్కిల్ వరకు గల రోడ్డుకు "శ్రీ కోనేరు శ్రీధర్ రోడ్డు" గా నామకరణం చేయాలని వివేకానంద కాలనీ గృహవాసుల సంక్షేమ సంఘం పాలక మండలి వారు వారి లేఖ ద్వారా కోరినారు. కావున, పై తెలిపిన రోడ్డుకు "శ్రీ కోనేరు శ్రీధర్ రోడ్డు" గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గద్దె రామమోహన్, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ తూర్పు నియోజకవర్గం గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.41, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

66/382- 12వ డివిజన్ పటమట చెన్నుపాటి శేషగిరిరావు రోడ్డు (అనగా బందర్ రోడ్డు NTR సర్కిల్ నుంచి చేపల మార్కెట్ వరకు) కలదు. ఆ రోడ్డుకు తూర్పు వైపున 33 అడుగుల వెడల్పు గల బజారు కలదు. గతంలో ఆ రోడ్డు నల్లూరి శివ నారాయణ పేరు మీద పిలువబడుతుండేది. వారికి R.S.No.66/1B, R.S.No.66/5 లో సర్వ స్వతంత్ర్యంలో తాతల తరం నుంచి వచ్చిన ఎకరం భూమిలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారిని అనుసరించి నల్లూరి శివ నారాయణ గారు షుమారు 16 సెంట్లు భూమి ఇచ్చియున్నారు. ఇప్పటివరకు ఆ బజారుకు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ ప్రకారం పేరును నిర్ణయించలేదు. కావున, స్థానికుల కోరిక మేరకు కీ.శే.నల్లూరి శివ నారాయణ గారి పేరును ఆ బజారుకు పెట్టవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ గద్దె రామమోహన్, ఎమ్.ఎల్.ఏ., విజయవాడ తూర్పు నియోజకవర్గం గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.42, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

67/383- 12వ డివిజన్ లోని దర్శిపేటలో మునిసిపల్ కాంప్లెక్స్ కలదు. దానికి గతంలో నుంచి ఏ విధమైన పేరు లేదు. కనుక, ఆ కాంప్లెక్సుకు "కీ.శే.చెన్నుపాటి భాస్కరరావు" గారి పేరు పెట్టవలసినదిగా స్థానికులు కోరియున్నారు. వీరు గతంలో పటమట, పటమటలంక పంచాయితీగా ఉన్నప్పుడు పంచాయితీ మెంబరుగా 3 సార్లు మరియు పంచాయితీ వైస్-ప్రెసిడెంటుగా బాధ్యతలు నిర్వర్తించినారు. కనుక ఆ కాంప్లెక్సుకు "చెన్నుపాటి భాస్కరరావు" గారి పేరు పెట్టవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.43, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

68/384- 28వ డివిజన్ పరిధిలో గల పోలీస్ కాలనీలోని డోర్ నెం.76-14-175 నుండి డోర్ నెం. 76-14-178 వరకు గల అడ్డ రోడ్డుకు ఇంతవరకు ఏ పేరు లేనందున, స్థానికంగా సహాయపడుతున్న శ్రవణం వెంకట కనకారావు గారి గౌరవ సూచికంగా ప్రజలు అతని పేరును సూచించినారు. కావున, "శ్రవణం వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

స్థానికుల సంతకములతో కూడిన లేఖను ఈ ప్రతిపాదనతో జతపరచడమైనది.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు మరియు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.44, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

69/385- 13వ డివిజన్ లోని శ్యామ్ నగర్ నందు జిమ్ బిల్డింగ్ లో పెద్ద కమ్యూనిటీ హాలు కలదు. ఈ కమ్యూనిటీ హాలులో క్రింద జిమ్ కలదు. పై భాగములో ఫంక్షన్లు చేసుకొనుటకు

సౌకర్యముగా ఉన్నది. ఈ కమ్యూనిటీ హాలుకు ఇంతవరకు ఏ పేరు పెట్టలేదు. కావున, ప్రజలందరి కోరిక మేరకు రాష్ట్ర సాంకేతిక మంత్రివర్యులుగా పనిచేస్తూ, ప్రమాదంలో మరణించిన కీర్తి శేషులు దేవినేని వెంకట రమణ గారి పేరును పై తెలిపిన కమ్యూనిటీ హాలుకు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు మరియు ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.45, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

70/386- ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ అయిన శ్రీ చెన్నుపాటి గాంధీ గారు నవంబర్ 14, 2018 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని జరుపవలసినదిగా ప్రతిపాదించడమైనది. ఈ సందర్భముగా పిల్లలకు వివిధ ఆటల పోటీలు, కల్చరల్ (సాంస్కృతిక అంశములు) పోటీలతో పాటుగా డ్రాయింగ్, వక్తృత్వం మరియు యోగా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

నవంబర్ 14, 2018వ తేదీన బాలల దినోత్సవాన్ని IGMC స్టేడియమ్ నందు ఘనంగా నిర్వహించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా తీర్మానము నెం.37, తేది.11-10-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

71/387- గవర్నరుపేటలో ఓల్డ్ బస్సు స్టాండ్ సమీపములో ఉన్నటువంటి టైర్ భవన్ వద్ద ఉన్న చిన్న రోడ్డుకు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ప్రక్కన రోడ్డుకు "టైర్ భవన్ రోడ్డు" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,

గౌరవ మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ ఎస్.నాగేంద్ర రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదన:**

72/388- 1979వ సంవత్సరము అప్పటి పుష్కరాల సమయములో పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ నిర్మాణము నిమిత్తము భాస్కరరావు పేట ఆక్రమణదారులకు రాణీగారితోటలో 72 చ.గ.లు కేటాయించి తరలించినారు. అదే సమయములో హడ్కో వారి సహకారముతో మోడల్ కాలనీగా కొన్ని గృహములను నిర్మించినారు. తదుపరి లబ్ధిదారులే ఎవరికివారు స్వార్జిత ధనముతో ఇళ్ళను నిర్మించుకున్నారు. నగరపాలక సంస్థ వారు ఇంటి పన్నులను వేసినారు. అప్పటి నుండి ఇంటి పన్ను పేరు మార్పిడి, అనధికారికంగా స్టాంపు పేపర్లపై అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగినవి. తదుపరి 2007వ సంవత్సరములో ప్రభుత్వం వారు లబ్ధిదారులకు, కొనుగోలుదారులకు చ.గ. ధర నిర్ణయించి, డబ్బు కట్టిన వారికి అర్బన్ తాహశీల్దారు వారు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలను ఇచ్చియున్నారు. అప్పటి నుండి అధికారికంగా అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగి రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి. ఆస్తి పన్ను పేరు మార్పిడి కూడా జరిగినవి. కానీ గత ఫిబ్రవరి నెల నుండి ఆస్తుపన్ను డిమాండ్ నోటీసులు తయారు చేసే విధానము C.D.M.A పరిధిలోకి వెళ్ళుట చేత వారి వెబ్ సైటులో రాణీగారితోట మొత్తము ఆక్రమణదారుల ప్రాంతముగా, సూపర్ స్ట్రక్చర్ నిర్మాణముల ప్రాంతముగా నమోదు అయినందున ఆస్తిపన్ను పేరు మార్పు అమలు జరుగుట లేదు. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. C.D.M.A వారి వెబ్ పోర్టరు లో సదరు అంశమును పునఃపరిశీలించి, మార్పు చేయించవలసినదిగాను, గతంలో మాదిరిగా ఆస్తిపన్ను పేరు మార్పు చేసుకొనుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

73/389- 42వ డివిజన్ లోని సర్ విజ్జి స్విమ్మింగ్ పూల్ నందు ఆడవారికి నేర్పుటకు ఒక కోచ్ ను మరియు ఇద్దరు సేఫ్ గార్డ్స్ ను నియమించవలసినదిగా కోరుచున్నాను. వారికి డ్వాక్వా, CMEY వారికి ఇచ్చినట్లు జీతాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/390- 42వ డివిజన్ లోని రామకోటి మైదానము నందు పుల్లారావు కొట్టు సందులో ఐరన్ స్క్రాప్ బిజినెస్ చేయుచూ రోజు 10 నుండి 20 టన్నులు పోగు చేసి కటింగ్ చేయుచూ, ప్రెస్ చేయుచూ, లోడింగ్ - అన్ లోడింగ్ చేయుట వలన చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున వెంటనే ఆ బిజినెస్ ను అక్కడ నుండి తీసివేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/391- 42వ డివిజన్ లోని రోడ్ల ప్రక్కన కాలువలు, రోడ్లు ఆక్రమించి పలు రకాల వ్యాపారాలు చేయుచూ ట్రాఫిక్ కు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగచేయుచున్నారు. వాటిని వేరొకరికి అద్దెకు ఇచ్చి వేలకు వేలు తీసుకొనుచున్నారు. వాటివలన శానిటేషన్ ఇబ్బందులే కాక ప్రజలకు అసౌకర్యముగా వున్నది. కావున వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) ఉయ్యూరు జమిందారు వీధి ఆంధ్రరత్న రోడ్డు మూలన నాలుగు వైపులా
2) ఆంధ్రరత్న రోడ్డు మరియు అచ్యుత రామయ్య వీధి మూలన నాలుగు వైపులా
3) పచ్చా పాపయ్య వీధి N.R.P రోడ్డు కార్నర్ లో
4) సాంబమూర్తి రోడ్డులో చిట్టూరి విశ్వేశ్వరయ్య పార్కు గేటు ఎదురుగా
5) హోటల్ ఐలాపురం వెనుక గేటు ఎదురుగా

**<u>శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

76/392- 2005-2006 సంవత్సరములో రోడ్డు విస్తరణ నిమిత్తము పాయకాపురం, బందరు రోడ్డులో ఆస్తులు కోల్పోయిన వారికి ఈ రోజుకీ Bonds ఇవ్వకుండా తిప్పుతున్నారు. దానిలోని నిజానిజాలను పరిశీలించి అర్హులను గుర్తించి Bonds ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కె.అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

77/393- 43వ డివిజన్ నందు పొట్టి శ్రీరాములు పార్కు నందు NTR సుజల పధకం వాటర్ ప్లాంటు పెట్టుటకు అనుమతి కోరుచున్నాను. స్థలము ఇచ్చినచో ప్లాంటు ఇవ్వటానికి దాతలు ఉన్నారు. కావున ప్లాంటుకి అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

78/394- స్థానిక 36వ డివిజన్ లో గల ఆబోతు అప్పన్న పాకలో ఉన్నటువంటి కుటుంబాలన్నింటికీ కూడా పట్టాలు ఇస్తామని మీ-సేవలో రూ.500/-లు కట్టించటం జరిగింది. దీనితరువాత చర్యలు తీసుకొని వారందరికీ పట్టాలు త్వరితగతిన ఇప్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

79/395- స్థానిక 36వ డివిజన్ లో గల దుర్గగుడి వీధిలో సైడు డ్రైన్లు, మెట్లు అలాగే ఏసుపోగు వారి వీధిలో కొత్తగా మెట్లు, అలాగే అబ్దుల్ రజాక్ వీధిలో మెట్లు సైడు డ్రైన్లు పూర్తిగా ధ్వంసం అయి పాడయినాయి. అనేకసార్లు అదాలత్ లో అలాగే కమీషనర్ గారికి అలాగే E.E. లకు అర్జీల ద్వారా తెలియజేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. త్వరితగతిన ప్రజల సౌకర్యార్ధం మెట్లు, సైడ్ డ్రైన్స్ కట్టించే ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

80/396- నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు రిటైర్ అయినవారికి న్యాయంగా చెల్లించవలసిన బెనిఫిట్స్ చాలామందికి పెండింగ్ లో ఉన్నవి. అలాగే వారి LIC రికవరీలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

81/397- 28వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నగరపాలక సంస్థ ప్రాధమిక పాఠశాల 1వ తరగతి నుండి 5 తరగతులు నడుస్తున్నాయి. కావున మా భవానీపురం ప్రాంతం రోజురోజుకూ అభివృద్ధి చెందుతూ కొత్తగా హౌసింగ్ బోర్డు ద్వారా కొత్త భవనములు ఏర్పాటు అవుతున్నాయి. కావున ఈ ప్రాంతములోని స్కూల్ ను మన విద్యాశాఖ ద్వారా పర్యవేక్షించి నూతనముగా 6, 7వ తరగతులను ఏర్పాటు చేయవలసినదిగా మన కార్పోరేషన్ ద్వారా ప్రతిపాదిస్తున్నాను.

82/398- భవానీపురం పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో నగరపాలక సంస్థ ద్వారా నడిపే విధముగా గ్రంధాలయం నిర్మించుట కొరకు స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నాము, గ్రంధాలయం నిర్మాణము కొరకు స్థానిక ప్రజలచేత గానీ, సంస్థల ద్వారా గానీ, సొసైటీల ద్వారా నిర్మాణానికి అయ్యే ఖర్చును ఏర్పాటు చేయిస్తానని హామీ ఇస్తూ గ్రంధాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

83/399- 28వ డివిజన్ పరిధిలోని దర్గా ప్రాంతములో ప్రస్తుత హజరత్ గాలీబ్ శాహెద్ దర్గా వెనుక వైపు మట్టిరోడ్డు చాలా అధ్వాన్నముగా ఉన్నది. కావున త్వరితగతిన సిమెంట్ రోడ్డు నిర్మాణము చేయాలని మన కార్పోరేషన్ ద్వారా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

84/400- విజయవాడ నగరములో 30 అడుగుల కంటే తక్కువగా ఉన్న రోడ్లకు 300 చ.మీ. స్థలాలకు రోడ్డు వైడనింగ్ పోర్షన్ గిఫ్ట్ డి.డి. రిజిస్ట్రేషన్ అడుగుచున్నారు. అలాకాక గతములో కార్పోరేషన్ వారు అఫిడవిట్ తీసుకొని ప్లాను అప్రూవల్ చేసేవారు. ఆ పాత పద్ధతిగానే మార్చి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

85/401- ప్రజలకు అందించుచున్న JnNURM ఇళ్ళను రూ.66,000/- లకే అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

86/402- దోమల నివారణకు సముచితమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

87/403- స్థానిక 29వ డివిజన్ లో గల శ్రీలక్ష్మీనగర్ నందు UGD Pipe lines, Water Pipe lines వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను మరియు C.C.Roads గా నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

88/404- స్థానిక 29వ డివిజన్ నందు గల (1) తోట కనకమ్మ వీధి (2) దశరధరామయ్య కోత మిషన్ రోడ్డునకు UGD Pipe lines వేయించి, సైడ్ డ్రైన్లను నిర్మించి, C.C.Roads ను నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

89/405- స్థానిక 29వ డివిజన్ నందు గల సీతారెడ్డిపేట (పోలేరమ్మ గుడి వద్ద) యందు 3 రోడ్లు కలవు. 1వ వీధికి Water Pipe lines, UGD Pipe lines మరియు C.C.Road ను నిర్మించవలెను. 2, 3వ వీధులకు UGD Pipel ines మరియు C.C.Roads గా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

90/406- 18వ డివిజన్ నందు గల న్యూ గిరిపురం లోని సైడ్ డ్రైన్ బాగా పాడైపోయిన కారణం వలన అక్కడి ప్రజలు మురుగు నీరు పారుదల లేనందున దోమలు తయారు అవుతున్నాయి. వాటివలన అనారోగ్యాలు వస్తున్నందున బాధ పడుచున్నారు. కావున ఆ యొక్క సైడ్ డ్రైన్లు నూతనముగా నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్నాను.

91/407- 18వ డివిజన్ నందు గల లబ్బీపేట నందు తెంటు గౌరయ్య సందులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను బాగా పాడైపోయిన కారణము వలన అక్కడి ప్రజలు బాగా ఇబ్బంది పడుచున్నారు. వాటిని నూతనముగా నిర్మించి CC Road వేయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్నాము. మరియు లబ్బీపేట నందు గల గరుడ హోటల్ సందు, రోడ్డు నిర్మాణము లేని కారణము వలన అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కావున గరుడ హోటల్ సందు CC Road గా వేయించవలసినదిగా కోరుచున్నాము.

**<u>శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

92/408- విజయవాడ నగరపాలక సంస్థ 47వ డివిజన్ **<u>సత్యనారాయణపురం ఏరియాలో రామాలయం రోడ్డు</u> (ప్రగతి బుక్ షాపు - రాజస్ కిళ్ళీ షాపు మధ్యన మొదలైన చోటు నుండి G.S.Raju రోడ్డు కలిసేంత వరకు గల రోడ్డు)** చిన్నపాటి వర్షానికి కూడా మునిగిపోతున్నది. కనీసం సైడ్ మార్జిన్స్ లో నడవటానికి కూడా అవకాశం లేదు. ఈ రోడ్డు మీదుగా వెళ్ళే షార్ట్ హ్యాండ్ స్టూడెంట్స్, కంప్యూటర్ స్టూడెంట్స్, పెద్దలు, పిల్లలు అందరు పాదచారులు పడుతున్న పాట్లు వర్ణనాతీతముగా ఉన్నవి. వారందరూ నీళ్ళల్లో ఈదుకుంటూ వెళ్ళవలసి వస్తున్నది. కనుక, వారందరూ పడుతున్న దురవస్థలను, ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని **<u>రామాలయం రోడ్డుకు క్రొత్త రోడ్డు నిర్మాణము</u>** త్వరితగతిన చేపట్టవలసినదిగా స్థానికుల అభ్యర్ధన మేరకు కోరుతూ ప్రతిపాదించడమైనది.

93/409- విజయవాడ నగరపాలక సంస్థ 47వ డివిజన్ సత్యనారాయణపురం ఏరియాలో వి.ఎమ్.సి. సర్కిల్-2 ఆఫీసు వెనకాల మూలమీద (మీ-సేవ బ్యాక్ సైడ్ రోడ్డు) వద్ద పాదచారులు యూరిన్ పాస్ చేయుచున్నారు. అక్కడ నమ్మా టాయిలెట్స్ ఉన్నప్పటికీ కొంతమంది రోడ్డును రోత చేయుచున్నారు. ఈ పరిస్థితులలో కొంతమంది వ్యక్తులు ఎక్కడినుండో స్కూటర్ల మీద

వచ్చి చెత్త కవర్లను విసిరేసి వెళుతున్నారు. పవిత్రమైన గోవులు అదే ఏరియాలో పడుకుంటున్నాయి. కనుక, అక్కడ మల, మూత్ర విసర్జన నివారణకు మరియు చెత్త పడవేసే అలవాటు నివారణకుగాను స్థానికుల అభ్యర్ధన మేరకు <u>**అక్కడ గోడల మీద దేవుడు బొమ్మలను నీట్ గా పెయింట్ వేయించి, ఆ రోడ్డు మార్జిన్స్ లో గ్రీనరీని**</u> త్వరితగతిన ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

94/410- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము ప్రక్క రోడ్డు అనగా రాజేశ్వరీ వీధికి (మీ-సేవ వెనకాల రోడ్డు) ఇరువైపులా <u>**పనికిరాని, పాడైపోయిన అనేక కార్లు, జీపులు చాలా ఏళ్ళ క్రితం నుండి పెట్టి ఉంచారు.**</u> వీటి మూలముగా శానిటేషన్ పరంగా రోత చేస్తున్నారు. అంతేగాక అసాంఘిక చర్యలు కూడా జరుగుచున్నవి. ట్రాఫిక్ కు అంతరాయం కూడా కలుగుచున్నది. కనుక, పైన విన్నవించుకున్న ఇబ్బందులన్నింటినీ తొలగించుటకుగాను వెనువెంటనే సదరు వెహికల్స్ ను తొలగించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**</u>

95/411- విజయవాడ నగరములో కుక్కల బెడద ఎక్కువగా ఉంటున్నది. దీనివలన నగర ప్రజలు మరియు విద్యార్ధులు భయానికి గురి అగుచున్నారు. ప్రభుత్వం వారు చేపట్టినటువంటి ఆపరేషన్ విధానం వలన కుక్కలు అనారోగ్యానికి గురి అయి అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నది. కావున, ప్రత్యామ్నాయ విధానముతో నిర్మూలన చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**</u>

96/412- 30వ డివిజన్ లోని VMC కాలనీ నందు (స్కావెంజర్స్ కాలనీ) గత 42 సవత్సరములుగా నివాసం ఉంటున్న పారిశుద్ధ్య పనివారికి వారు ఉంటున్న స్థలాలను వారికే నామమాత్రపు రేటుకు కేటాయించి వారికి శాశ్వతముగా పట్టాలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదన. వారు గత 42 సవత్సరముల నుండి నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్య విధులను నిర్వహించి రిటైర్మెంట్ పొంది ఎక్కడా నివాస స్థలం లేక ఆ ప్రాంతంలో నివసించుచున్నారు. కావున వారికి ఆ స్థలాన్ని నామమాత్రపు రేటుకు కేటాయించి యాజమాన్యపు హక్కును కల్పించవలసినదిగా కోరుతున్నాను.

97/413- 30వ డివిజన్ లోని సౌమ్య థియేటర్ రోడ్డు నుండి అంబేద్కర్ నగర్ అవుట్ ఫాల్ డ్రైన్ వరకు షుమారు 25 లక్షలలో CC Road (MP గారి నిధుల నుండి) శాంక్షన్ జరిగినది. ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం ప్రారంభించలేదు. త్వరగా పని మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

98/414- రెండవ డివిజన్ లోని APPIC కాలనీలోని ముళ్ళ పొదలతో నిండిన ఖాళీ ప్రదేశం కలదు. దీనిలో వాకింగ్ ట్రాక్ వేసి, చిన్న పిల్లల పార్కు అభివృద్ధి చేసి మధ్యలో బాస్కెట్ బాల్ కోర్టు కట్టుటకునూ, చుట్టూ మొక్కలు పెంచి గ్రీనరీని అభివృద్ధి చేసి, Basket ball ఆడుటకు రోడ్డు కట్టి అందరికీ శిక్షణ నిచ్చుటకూ P.B.Siddhartha Arts & Science College, Alumini వారు తమ సొంత ఖర్చుతో develop చేయుటకు ముందుకు వచ్చినారు కావున కౌన్సిల్ వారికి ప్రతిపాదన చేయుచున్నాను.

99/415- రెండవ డివిజన్ గుణదల ఏలూరు రోడ్డు మీద గుణదల వంతెన సెంటరు వద్ద రామవరప్పాడు నుండి గుణదల వచ్చు రూటులో గుణదల వంతెన Bus stop కలదు. ఇది దాని వెనుక గల స్థలము వారికి అడ్డుగా వుండి, వారి గృహములోనికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున ఈ Bus stop ను ESI వైపునకు మార్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**ది.03-11-2018 శనివారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

100/416- విజయవాడ నగర పరిధిలో గల క్రీస్తురాజపురం (అమ్మ కళ్యాణ మండపం నుండి గంగిరెద్దుల దిబ్బ "Y" జంక్షన్ వరకు) జోనల్ డెవలప్మెంట్ ప్లాను ప్రకారము 80'-0" రోడ్డు వెడల్పు చేయుటలో భాగంగా రోడ్డు తూర్పు వైపున 53 నిర్మాణములు మరియు 21 ఖాళీ స్థలములు మొత్తము 74 కలవు. అందులో 53 నిర్మాణములు తొలగించవలసియున్నది. సదరు ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు (స్ట్రక్చరల్ వాల్యుయేషన్ ఎస్టిమేషన్ తయారుచేయుట కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి), విజయవాడ వారిని కోరగా వారి లేఖ నెం.AT02/structural valuation/2018, ది.14-08-2018 ద్వారా ఈ క్రింది తెలిపిన 53 మంది యజమానుల యొక్క నిర్మాణాల విలువను (స్ట్రక్చరల్ వాల్యుషన్) మదింపు చేసి పంపియున్నారు.

| *వ. నెం.* | *పేరు* | *అడ్రస్* | *స్ట్రక్చర్ టైపు* | *ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్& బి) వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కంపేన్సేషన్ (రూపాయలలో)* |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | ఓట్రా మధుసూదన రావు మరియు ఓట్రా శ్రీనివాస రావు | 54-19-34/2 | AC Sheet Roof | 95471 |
| 2 | శ్రీ నేరుసు ఆనంద రావు తండ్రి: వెంకటాచలం | 54-18-34/2A | AC Sheet Roof and Compound wall | 90371 |
| 3 | ఆర్.పి. టవర్స్ అసోసియేషన్ | 54-19-34/1 | RCC Roof & Compound wall | 326750 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 4 | శ్రీ చలసాని రాం ప్రసాద్<br>తండ్రి: సూర్య ప్రకాశరావు | 54-19-34 | AC Sheet Roof and<br>Compound wall | 41972 |
| 5 | శ్రీ సజ్జా లక్ష్మణరావు<br>తండ్రి : దామోదర రావు | | Compound wall | 59141 |
| 6 | సాదు మురళీ మోహన్<br>తండ్రి: లేటు వెంకట సుబ్బయ్య | | AC Sheet Roof | 106467 |
| 7 | కంకణాల వెంగయ్య<br>తండ్రి : వెంకటయ్య | 54-19-4/1 | RCC Roof | 86130 |
| 8 | కొమ్మిరెడ్డి శ్రీనివాస రావు<br>తండ్రి: సూర్య నారాయణ | 54-19-15 | Compound wall | 54192 |
| 9 | చుండూరి హరి గోపాల్<br>తండ్రి: రంగా రావు | 54-19-20B | RCC Roof &<br>Compound wall | 474831 |
| 10 | శ్రీ యడ్ల వెంకటేశ్వర రావు<br>తండ్రి: అయ్యప్ప | 54-19-20/1A | RCC Roof &<br>Compound wall | 171992 |
| 11 | శ్రీ షేక్ మొహబూబ్ సుభాన్ వలి<br>తండ్రి: షేక్ రంజాన్ | 54-19-19 | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 623865 |
| 12 | శ్రీ దాసం జయమ్మ<br>భర్త: వెంకటేశ్వర రావు | 54-19-20/1A | AC Sheet Roof and<br>Compound wall | 46632 |
| 13 | శ్రీ షేక్ మొహమ్మద్<br>తండ్రి: ఇబ్రహీం | 54-19-20/1B | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 156193 |
| 14 | శ్రీ వేనిగల కుచల కుమారి<br>భర్త: ధర్మారావు | 54-19-20/2B | RCC Roof &<br>Compound wall | 206767 |
| 15 | శ్రీమతి వహిదా బేగం<br>భర్త: రహమాన్ | 54-19-20/3 | RCC Roof | 367401 |
| 16 | శ్రీమతి  పోనుగంటి లలితమ్మ<br>భర్త: మరియన్న | 54-19-20/4 | RCC Roof &<br>Compound wall | 154969 |
| 17 | శ్రీమతి పల్లెపే వేదాంత వర<br>రాజేశ్వరి<br>భర్త: నాగభూషణం | | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 116485 |
| 18 | శ్రీ నార్ల ఫ్రాన్సిస్<br>తండ్రి: చిన్నప్ప | 54-19-20/6 | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 148124 |
| 19 | శ్రీమతి ఎపూరి విజయ కుమారి<br>భర్త: ఏసుపాదం | 54-19-20/7 | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 191486 |
| 20 | శ్రీమతి బొప్పన ఉషా రాణి<br>భర్త: నాగేంద్ర బాబు | | AC Sheet Roof and<br>Compound wall | 59283 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 21 | శ్రీ వి.గోపాల రావు<br>తండ్రి: సాంబశివ రావు | 54-19-20/6c | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 103518 |
| 22 | శ్రీ గుమ్మడి సాల్మన్<br>తండ్రి: శామ్యూల్ | 54-19-20/6c | Compound wall | 25073 |
| 23 | శ్రీ యామల గంగాచారి<br>తండ్రి : (లేటు) సింహాచలం | 54-19-20/9 | AC Sheet Roof | 40999 |
| 24 | శ్రీమతి సుంకర నీలిమ<br>తండ్రి: పాపారావు | 54-19-20/10 | AC Sheet Roof and<br>Compound wall | 184896 |
| 25 | శ్రీమతి సానికొమ్ము శ్రీవాణి<br>తండ్రి: వెంకటేశ్వర్లు | vs | Compound wall | 31360 |
| 26 | ఘంటాస్ ఎవెన్యూ | | Compound wall | 44226 |
| 27 | శ్రీ సానికొమ్ము వెంకటేశ్వర్లు<br>తండ్రి: వెంకట రెడ్డి | 54-19-20/12A | AC Sheet Roof and<br>Compound wall | 104905 |
| 28 | శ్రీ కనకమేడల శేషగిరి రావు<br>తండ్రి: వెంకట సుబ్బయ్య | 54-19-20/12B | AC Sheet Roof and<br>Compound wall | 28157 |
| 29 | చర్చి | | Compound wall | 72554 |
| 30 | లయోలా కాలేజి | | RCC Roof, AC Sheet<br>Roof and Compound<br>wall | 1792345 |
| 31 | శ్రీ వేములపల్లి శ్రీనివాస రావు<br>తండ్రి: రాం ప్రసాద్ | | AC Sheet Roof and<br>Compound wall | 109446 |
| 32 | శ్రీ ప్రసాద్ | 52-4-16 | RCC Roof and<br>Compound wall | 82210 |
| 33 | శ్రీ బండి పద్మజా రాణి<br>భర్త: శ్రీనివాస రావు | 52-4-12B | RCC Roof and<br>Compound wall | 206508 |
| 34 | శ్రీమతి దండమూడి రాధామణి<br>భర్త: జతీష్ దాస్ | 52-4-12C | Compound wall | 37525 |
| 35 | | | Compound wall | 38173 |
| 36 | శ్రీ కొల్లిపర బాబు రాజేంద్ర ప్రసాద్<br>తండ్రి: అంజయ్య<br>(శ్రీమతి కొల్లిపర నాగమణి) | 52-4-11 | RCC Roof and<br>Compound wall | 327709 |
| 37 | శ్రీ పోల్లమూరి వీరభద్ర రావు<br>తండ్రి: నారాయణ మూర్తి | 52-4-12A | RCC Roof and<br>Compound wall | 134741 |
| 38 | శ్రీమతి పోల్లమూరి అంజని<br>భర్త: కొలసనికోటి లాజర్ బాబు | 52-4-12 | RCC Roof and<br>Compound wall | 237445 |
| 39 | శ్రీ సాయి రెసిడెన్సీ | 54-4-7/1A | Compound wall | 28004 |
| 40 | శ్రీ యలమంచలి సుబ్బారావు<br>తండ్రి: నారాయణ | 54-4-5 | AC Sheet Roof and<br>Compound wall | 45246 |
| 41 | క్రీస్ట్ ది కింగ్ ఆఫ్ ఇ.ఎం. హై స్కూల్ | | RCC Roof and<br>Compound wall | 547173 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 42 | బరియల్ గ్రౌండ్ | | Compound wall | 293500 |
| 43 | శ్రీ ఓ.త్రినాద్ బాబు<br>తండ్రి: వెంకట రామయ్య | 54-18-51 | AC Sheet Roof | 38852 |
| 44 | శ్రీమతి ఓలేటి రంగమ్మ<br>భర్త: వెంకట రామయ్య | 54-18-51 | AC Sheet Roof and<br>Compound wall | 36788 |
| 45 | శ్రీ కొల్లి కామేశ్వరరావు<br>తండ్రి : కొల్లి చిన అప్పన్న | 54-18-52 | RCC Roof,<br>AC Sheet Roof and<br>Compound wall | 215022 |
| 46 | శ్రీ వీరల జయ కుమార్<br>తండ్రి: వందనం | 54-18-52 | AC Sheet Roof | 52172 |
| 47 | శ్రీ అలసుందలపల్లి అంకాలయ్య<br>తండ్రి: ఎ. నడిపి రంగయ్య | 54-18-52 | AC Sheet Roof | 33285 |
| 48 | 1)శ్రీ దొడిగోల్లు దుర్గా రావు<br>తండ్రి: రాంబాబు<br>2) శ్రీమతి డి.లక్ష్మి దేవి<br>భర్త: దుర్గారావు | 54-18-52 | AC Sheet Roof | 52558 |
| 49 | శ్రీ సుబ్రహ్మణ్యం | 54-18-52 | AC Sheet Roof | 79708 |
| 50 | 1)శ్రీ వృదుల వెంకట శివ కుమార్<br>తండ్రి (లేటు) వి.ఎస్.గాంధి<br>2) శ్రీమతి వృదుల అరుణశ్రీ<br>భర్త: శ్రీ వృదుల వెంకట శివ<br>కుమార్ | 54-18-44/1 | RCC Roof | 351427 |
| 51 | శ్రీమతి ఎన్.సీతారావమ్మ<br>భర్త:(లేటు) నరసింహారావు | 54-18-44A | RCC Roof,<br>AC Sheet Roof | 200794 |
| 52 | శ్రీమతి రోడ్డ సుశీల<br>భర్త: పుల్లా రెడ్డి | 54-18-54/2A | RCC Roof, AC Sheet<br>Roof | 154666 |
| 53 | శ్రీమతి రేహామున్నీసా<br>భర్త: మస్తాన్ ఖాన్ | 54-18-54 | RCC Roof,<br>AC Sheet Roof | 141859 |
| **మొత్తము** | | | | **94,51,366** |

కావున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి), విజయవాడ వారు తెలియచేసిన ప్రకారము 53 నిర్మాణములకు మొత్తము నష్ట పరిహారము (స్ట్రక్చరల్ వాల్యుయేషన్) రూ.94,51,366/-లు పైన తెలిపిన గృహ యజమానులకు చెల్లించుటకుగాను ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్ సి.జి.2-141222/2017)

101/417- విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగమునకు ఈ దిగువ తెలిపిన పోస్టులు మంజూరు కాబడినవి.

1) సిటీ ప్లానర్ ... 1
2) అసిస్టెంట్ సిటీ ప్లానర్ ... 2
3) టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లు ... 3
4) టి.పి.బి.ఓ లు ... 12
5) ట్రేసర్ ... 1
6) టౌన్ సర్వేయర్ ... 1

ప్రస్తుతము పని చేయుచున్న సిబ్బందితో టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలు నిర్వహించుట కష్టతరముగా వున్నది. రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.218 MA&UD, తేది.15-6-2011 నందు విజయవాడ, విశాఖపట్టణం నగరపాలక సంస్థలు మినహా మిగిలిన కార్పోరేషన్లకు జనాభా ప్రాతిపదికన స్టాఫింగ్ పాట్రన్ ను నిర్ణయించినారు. నగర విస్తీర్ణము పెరిగిన దృష్ట్యా మరియు త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ గ్రేటర్ విజయవాడగా రూపు దిద్దుకోనున్నందున మరియు 4 జోనల్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నందున పై G.O. నందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు ఈ దిగువ తెలిపిన విధముగా సిబ్బంది అవసరము వున్నది.

| క్రమ సంఖ్య | కేడర్ | ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఉండవలసిన పోస్టులు | నగరపాలక సంస్థకు మంజూరు అయిన పోస్టులు | పని చేస్తున్న వారి సంఖ్య | అదనముగా మంజూరు చేయ వలసిన పోస్టులు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | చీఫ్ సిటీ ప్లానర్ | 1 | 0 | 0 | 1 | -- |
| 2 | సిటీ ప్లానర్ | 2 | 1 | 1 | 1 | -- |
| 3 | డిప్యూటీ సిటీ ప్లానర్ | 4 | 0 | 0 | 4 | ఒక్కొక్క సిటీ ప్లానర్ కి ఇద్దరు డి.సి.పి.ల చొప్పున ఉండవలసి యున్నది. |
| 4 | అసిస్టెంట్ సిటీ ప్లానర్ | 8 | 2 | 2 | 6 | ఒక్కొక్క డిప్యూటీ సిటీ ప్లానర్ కి ఇద్దరు ఎ.సి.పి.ల చొప్పున ఉండవలసి యున్నది. |
| 5 | టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లు | 17 | 3 | 3 | 14 | 60 వేల జనాభాకు ఒక్కరు చొప్పున 17 పోస్టులు కావలసి ఉన్నవి. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 6 | టి.పి.బి.ఓ లు | 26 | 12 | 1 | 14 | 40 వేల జనాభాకు ఒక్కరు చొప్పున 26 పోస్టులు కావలసి ఉన్నవి |
| 7 | ట్రేసర్ | 5 | 1 | 1 | 4 | 2 లక్షల జనాభాకు ఒక్కరు చొప్పున 5 పోస్టులు కావలసి ఉన్నవి. |
| 8 | టౌన్ సర్వేయర్ | 4 | 1 | 1 | 3 | |
| 9 | క్యాడ్/ జి.ఐ.ఎస్. ఆపరేటర్స్ | 4 | 1 | 1 కాంట్రాక్టు పద్ధతి పై పని చేయుచున్నారు. | 3 | ముగ్గురిని కాంట్రాక్టు పద్ధతి పై తీసుకొనుటకు అనుమతి కోరటమైనది. |

టౌన్ ప్లానింగ్ విభాగము నందు సిబ్బంది లేనందున ఎన్ ఫోర్స్ మెంట్ కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుచున్నది. ప్రస్తుతము వున్న టి.పి.బి.ఓ లు 12 మందికి టి.పి.బి.ఓ క్యాడర్లో ఒక్కరే పని చేయుచున్నారు. పరిపాలన సౌలభ్యము దృష్ట్యా 5 టి.పి.ఓ లను టి.పి.బి.ఓ క్యాడర్ లోను మరియు ఒక టి.పి.ఓ ను అసిస్టెంట్ సిటీ ప్లానర్ క్యాడర్లో పని చేయించుకొనుట జరుగుచున్నది. కావున వారి జీతములు విజయవాడ నగరపాలక సంస్థ నిధుల నుండి చెల్లించుటకు మరియు పైన తెలిపిన G.O. ప్రకారము అదనపు పోస్టుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(G2-138437/2018)

102/418- గురునానక్ రోడ్ వైడెనింగు నిమిత్తము R.S.No.149 పటమటలోని శ్రీ పాలడుగు కుటుంబరావు గారికి చెందిన 1600 చ.గ స్థలమును విజయవాడ నగరపాలక సంస్థ వారు తీసుకుని దానికి బదులుగా L.P.No.22/87 & 179/78 (రివైజ్డ్ L.P.No.8/92) పటమటలో 1600 చ.గ స్థలమును పాలడుగు కుటుంబరావు గారికి కౌన్సిల్ తీర్మానము నెం.208, తేది.23-10-1991 ప్రకారము రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.55000/90, dt.21-9-90 లో రిజిస్టర్ చేయబడినది. పాలడుగు కుటుంబరావు గారికి ఇవ్వబడిన స్థలము (లే-అవుట్ ఓపెన్ స్పేస్ లోని పార్టు) ఎస్.బి.హెచ్. స్టాఫ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మరియు ఆర్.టి.సి. కాలనీ వారికి చెందినది.

ఎస్.బి.హెచ్. స్టాఫ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వారు వారికి చెందిన లే-అవుట్ ఓపెన్ స్పేస్ ను శ్రీ పాలడుగు కుటుంబరావు గారికి రిజిస్టర్ చేసిన దానిపై నగరపాలక సంస్థపై పలు దావాలు వేయుట జరిగినది. O.S.No.38/93 దావా యందు విజయవాడ నగరపాలక సంస్థకు అనుకూలముగా తీర్పు వచ్చినది. అందుపై హైకోర్ట్ నందు వేసిన దావా

AS No.653/01 నందు OS No.38/93 నందలి తీర్పును కొట్టివేస్తూ స్థల మార్పిడి చెల్లదని తీర్పునిచ్చి యున్నారు.

శ్రీ పాలడుగు కుటుంబరావు గారికి యిచ్చిన స్థలమును శ్రీమతి యలమంచిలి విజయలక్ష్మి, శ్రీమతి రామకృష్ణ తులసి, శ్రీమతి నెప్పలి స్వరూప రాణి అనువారలకు శ్రీ పాలడుగు కుటుంబరావు గారు విక్రయించినారు. హైకోర్ట్ వారి ఉత్తర్వులు A.S.No.653/01, dt.29-4-2011 ను చాలెంజ్ చేస్తూ శ్రీమతి యలమంచిలి విజయలక్ష్మి మరియు ఇతరులు సుప్రీమ్ కోర్ట్ నందు SLP.No.28404/11 పిటిషన్ ను దాఖలు పరిచినారు.

అట్లు దాఖలు పరచిన పిటీషను పై  సుప్రీమ్ కోర్ట్ వారు హై కోర్ట్ నందు రివ్యూ పిటీషన్ ను వేయవలసినదిగా తీర్పు ఇవ్వటమైనది.  సదరు విషయముపై MSC గారి అభిప్రాయమును కోరగా, MSC గారు ఎస్.బి.హెచ్. స్టాఫ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వారితో సంప్రదింపులు చేయవలసినదిగాను, రివ్యూ పిటిషన్ వేయటము వలన ఎటువంటి ఉపయోగము ఉండదని తెలియజేసినారు. సంప్రదింపులు జరుపు సమయములో శ్రీ సూరపనేని రామారావు, ఆర్.టి.సి. కాలనీ మెంబర్ గారు గతములో పని చేసిన ఐదుగురు I.A.S., అధికారులపై  FIR No.81, dt.10-7-17, CF No.4811/16 ను గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ నందు ట్రాన్స్ఫర్ అఫ్ ల్యాండ్ పై క్రిమినల్ కేసు ఫైల్ చేసినారు.

క్రిమినల్ కేసు నమోదు చేసిన నేపధ్యములో శ్రీ సూరపనేని రామారావు గారు మండల లీగల్ సర్వీస్ కమిటీ నందు  PLC No.505/16 నందు కంప్లైంట్ చేసి యున్నారు.  దరిమిలా సదరు విషయము పరిష్కారము చేయుటకుగాను శ్రీమతి యలమంచిలి విజయలక్ష్మి, శ్రీమతి గుత్తికొండ రామకృష్ణ తులసి మరియు శ్రీమతి నెప్పలి స్వరూప రాణి గార్లతో సంప్రదింపులు జరపటమైనది.  సంప్రదింపులలో TDR బాండ్ల జారీ కొరకు మరియు కొనుగోలు చేసిన స్థలము మెరక నిమిత్తము కట్టడ నిర్మాణము నిమిత్తము వాటర్, డ్రైనేజి, నిమిత్తము ఎక్కువ మొత్తము డబ్బులు వెచ్చించియున్నారని, సదరు మొత్తము ఇప్పించవలసినదిగా కోరినారు.

G.O.Ms.No.223, dt.9-7-2018 ప్రకారము 1:4 TDR బాండ్లు జారీ చేయుట జరిగినదనియు సదరు మొత్తము చెల్లించుటకు మరియు పాలడుగు కుటుంబరావు గారికి చేసిన రిజిస్ట్రేషన్ ను మరియు తదుపరి జరిగిన రిజిస్ట్రేషన్లు రద్దు పరచుటకు  ఎస్.బి.హెచ్. స్టాఫ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ మరియు ఆర్.టి.సి. కాలనీలకు చెందిన ఓపెన్ స్పేస్ ను గౌరవ హై కోర్ట్ వారి AS.No.653/01 లోని ఉత్తర్వుల మేర వారికి అప్పగించుటకు కౌన్సిల్ వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(G2-20053/1991)

103/419- విజయవాడ నగరపాలక సంస్థ యందు 17 సూపరింటెండెంటు పోస్టులు శాంక్షన్ కాబడియున్నవి. 2018-19 సంవత్సరమునకుగాను ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయుటకుగాను ఫీడరు క్యాటగిరీ అయిన సీనియర్ అసిస్టెంట్ క్యాడరు నుండి ప్యానలును తయారు చేయవలసి యున్నది.

2018-19 సంవత్సరమునకుగాను పదవీ విరమణ సందర్భముగా ఈ క్రింది తెలిపిన ఖాళీలు ఏర్పడును.

1) పదవీ విరమణ సందర్భముగా ఖాళీ అయిన సూపరింటెండెంట్ పోస్టులు - 1
2) అసిస్టెంట్ కమీషనర్ భర్తీ కారణముగా ఏర్పడే పోస్టులు - 2
3) డిసెంబర్-19 వరకు పదవీ విరమణ చేయు సూపరింటెండెంట్స్ - 6
4) దీర్ఘ కాలములో సెలవులో ఉన్న సూపరింటెండెంట్ పోస్టులు - 2
5) రాబోవు గ్రేడ్-II కమీషనర్ పదోన్నతులు - 3

-------------

**మొత్తము = 14**

--------------

ఎ.పి.సబార్డినేట్ సర్వీసు రూలు, 1996 నందలి రూలు-6 (b) ననుసరించి పోస్టులు భర్తీ చేయునప్పుడు ప్రస్తుతము ఉన్న ఖాళీలు, రాబోవు ఖాళీలు మరియు దీర్ఘకాలిక సెలవులో ఖాళీలను పరిగణనలోనికి తీసుకొని వాటికి 10% అదనముగా భవిష్యత్తులో ఏర్పడబోవు ఖాళీలను కూడా పరిగణనలోనికి తీసుకొనవలసియున్నది.

ప్రభుత్వము వారి G.O.Ms.No.366 MA&UD Department, dt.17-04-1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారం కలదు.

కావున, సీనియారిటీ ప్రకారం ఈ దిగువ తెలిపిన 16 మంది సీనియర్ అసిస్టెంట్ లతో 2018-19 సంవత్సరమునకు ప్యానల్ ను తయారు చేయడమైనది.

| *వరుస నెం.* | *పేరు (సర్వశ్రీ)* | *పుట్టిన తేది* | *సీనియర్ అసిస్టెంట్ క్యాడరులో చేరిన తేది* | *సామజిక వర్గము* | *విద్యార్హతలు* | *రిమార్కులు* |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | యండి.జిక్రియా | 16-02-61 | 12-02-2009 AN | OC | SSC Type E & T (H) | |
| 2 | యం.నిర్మల జ్యోతి | 10-06-64 | 11-05-2009 | OC | Intermediate Type E & T (H) | |
| 3 | పి.వి.ఎస్.రాఘువేంద్ర రావు | 20-08-59 | 12-02-2009 AN | OC | B.Com, E & T (H) | |
| 4 | బి.రోజ్ | 13-07-61 | 12-02-2009 | SC | SSC E & T (H) Shorthand | |
| 5 | జి.యం.ప్రశాంతి | 06-05-63 | 25-02-2009 | BC-C | Intermediate Type E & T (H) | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 6 | ఎ.యు.బి. శర్మ | 14-08-67 | 25-02-2009 | OC | M.A. | |
| 7 | జి.యస్.యస్.సుశాన్ | 07-04-62 | 25-09-2009 | BC-C | B.A. | |
| 8 | డి.యస్.యస్.శ్రీనివాస్ | 22-08-67 | 20-05-2010 | OC | M.A. | |
| 9 | పి.సత్యనారాయణ | 11-05-1961 | 12-10-2010 AN | BC | Passed S.S.C. Type Higher & Lower (E & T) | |
| 10 | టి.నాగేశ్వర రావు | 06.4.74 | 3-12-2010 | ST | B.Com | |
| 11 | యన్.కోటేశ్వర రావు | 4.7.65 | 8-2-2011 | SC | B.A | |
| 12 | యన్.వి.డి.వి.ప్రసాద్ | 16.12.60 | 8-2-2011 | BC-D | SSC | |
| 13 | యం.జాన్ ప్రసాద్ | 4.8.67 | 8-2-2011 | SC | B.Com | |
| 14 | జి.హెలెన్ | 15-7-68 | 8-2-2011 | SC | B.A | |
| 15 | యు.యస్.హెచ్.వేణు గోపాల్ | 5-6-70 | 6-4-2011 | OC | Intermediate | |
| 16. | వి.ప్రభావతి | 15-5-65 | 13-4-2011 AN | OC | B.A | |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 17 సూపరింటెండెంట్ల పోస్టులకుగాను 3 పోస్టులకు SC సామజిక వర్గ అభ్యర్థులు మరియు 1 పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థులు ఇద్దరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టు భర్తీ చేయవలసియున్నది. ప్రస్తుతము 43వ రోష్టరు పాయింటు నుండి ఖాళీలు భర్తీ జరగవలసియున్నది.

రోష్టరు పాయింట్ నెం.47 SC (W)గా కేటాయించబడియున్నది. కానీ రోష్టరు పాయింటు 46 నందు సాధారణ సీనియారిటీలో శ్రీమతి బి.రోజ్, సీనియర్ అసిస్టెంట్ వారు SC అభ్యర్థి అయినందున వారికి ప్రమోషను ఇచ్చిన వెంటనే SC అడక్వసి పూర్తి అగును.

కావున పైన పేర్కొనిన 16 మందితో కూడిన జాబితాలోని సీనియర్ అసిస్టెంట్ల జనరల్ ప్యానల్ ను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.

(Rc.C1-38970/93 ; E.No.15516)

104/420- గౌరవ ముఖ్యమంత్రి వారి కార్యాలయము అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వారి నోట్ నెం.54132/IWD/2018, dt.02-08-2018 నందు శ్రీ టి.వెంకట్రామయ్య, ప్రెసిడెంట్ మూవ్ మెంట్ ఫర్ డెమోక్రసీ సోషలిజం మరియు సెక్యులరిజం ఇన్ ఇండియా వారు ఇంటిని కేటాయించవలసినదిగా కోరినారని, 500.00 చ.గ. ఖాళీ నివేశన స్థలమును గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించినారని వారి అర్జీని పరిశీలించి తగు చర్య తీసుకొనవలసినదిగా కోరినారు.

అందుపై శ్రీ తలశిల వెంకట్రామయ్య, హైదరాబాదు వాస్తవ్యులు తానూ 1942 క్విట్ ఇండియా ఉద్యమములో విద్యార్ధి దశలో తన తండ్రితో పాటు పాల్గొన్నానని తనకు ఎటువంటి ఇల్లు గానీ, ఆదాయము గానీ లేవని తనకు విజయవాడ నగరము నందు కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై పటమటలోని శ్రీ అక్కినేని పూర్ణచంద్రరావు, మారుతి కో-ఆపరేటివ్ కాలనీ, నగరపాలక సంస్థ ఉద్యానవనం L.P.No.318/78లో ఓపెన్ స్పేస్ నందు 416.70 చదరపు గజముల స్థలము అందుబాటులో ఉన్నదనియు అయితే ప్రభుత్వము వారి G.O.Ms.No.72 MA, Dt.20-02-2002 ప్రకారము రిజర్వుడు ఓపెన్ స్పేస్ లను ఇతర ఉద్దేశ్యములకు కేటాయించరాదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఆదేశించియున్నారు.

కావున, శ్రీ వెంకట్రామయ్య, స్వాతంత్ర్య సమరయోధులు గారికి 416.70 చ.గ. స్థలమును కేటాయించు విషయమై తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-138479/2018)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Addl.Agenda (U/s.88K) – Nov. 2018**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

105/421- విజయవాడ నగర నివాసి **కుమారి వెన్నం జ్యోతి సురేఖ** విలువిద్య క్రీడలో వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొని లెక్కలేనన్ని అవార్డులు సాధించుట జరిగిన విషయము విదితమే.

అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్స్ క్రీడలలో పాల్గొని, వివిధ పతకాలు, అవార్డులు సాధించి మన దేశానికి, రాష్ట్రానికే కాకుండా మన విజయవాడ నగరమునకు కూడా ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చుటలో **కుమారి వెన్నం జ్యోతి సురేఖ** కనబరచిన ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా మన నగరపాలక సంస్థ నుండి రూ.5.00 లక్షల రూపాయలను అవార్డుగా అందజేయుటకు మరియు **ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలోని "H" బ్లాకుకు 'జ్యోతి సురేఖ బ్లాకు' గా** నామకరణము చేయు విషయములలో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవట్మైనది.

(ఆర్.సి.నెం.స్పోర్ట్సు-137116/2018)

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి స్థాయీ సంఘ సభ్యులైన శ్రీమతి వీరంకి క్రిష్ణ కుమారి, శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి, శ్రీమతి పైడిమాల సుభాషిణి, శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు మరియు శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు గార్లచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

106/422 - డిసెంబరు నెలలో యువజనోత్సవాలు జరుపుటకు ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.03-11-2018 శనివారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని
4. శ్రీమతి దేవినేని అపర్ణ
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
13. శ్రీమతి కొత్త రమాదేవి
14. శ్రీ చెన్నుపాటి గాంధీ
15. శ్రీ కావటి దామోదర రావు
16. శ్రీ మద్దా శివ శంకర్
17. శ్రీమతి చోడిశెట్టి సుజాత
18. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
21. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
22. శ్రీ చందన సురేష్
23. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
24. శ్రీ గుండారపు హరిబాబు
25. శ్రీ షేక్ హబీబుల్లా
26. శ్రీ యేదుపాటి రామయ్య
27. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి నాగోతి నాగమణి
30. శ్రీమతి కొరికాని అనురాధ
31. శ్రీ వెణుతురుమిల్లి హరనాధస్వామి
32. శ్రీమతి సుకాశి సరిత
33. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
34. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
35. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
36. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
37. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారి
38. శ్రీమతి పైడిమాల సుభాషిణి
39. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
40. శ్రీమతి కొండపల్లి అనసూయ
41. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
42. శ్రీ ఆత్కూరి రవికుమార్
43. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
44. శ్రీ గండూరి మహేష్
45. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
46. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
47. శ్రీ బుల్లా విజయకుమార్
48. శ్రీమతి కోటిబోయిన దుర్గాభవాని
49. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
50. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
51. శ్రీమతి పిరియా జగదాంబ
52. శ్రీమతి బుగతా ఉమామహేశ్వరి
53. శ్రీ నందెపు జగదీష్
54. శ్రీమతి అవుతు శ్రీశైలజ

**కో- ఆప్టెడ్ సభ్యులు** :

1. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

**ఎక్స్-అఫిషియో సభ్యులు** :

1. శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానములు**

1) శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి గారు 1996, 1998 నుండి 2004 వరకు ప్రధానమంత్రిగా వారు సేవలనందించి, ది.16-08-2018న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిలు తీర్మానించడమైనది.

2) శ్రీమతి చెన్నుపాటి విద్య గారు విజయవాడ మొట్ట మొదటి మహిళా పార్లమెంటు మెంబరుగా 1980 నుండి 1989 వరకు రెండుసార్లు వారు సేవలనందించి, ది.18-08-2018న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిలు తీర్మానించడమైనది.

3) శ్రీ నందమూరి హరికృష్ణ గారు తెలుగుదేశం చైతన్య రథసారథి మరియు వ్యవస్థాపక సభ్యులు, మాజీ రవాణా శాఖామాత్యులు మరియు హిందూపురం శాసన సభ్యులు మరియు రాజ్య సభ్యులుగా వారు సేవలనందించి, ది.29-08-2018న నార్కెట్‌పల్లి వద్ద రోడ్డు ప్రమాదములో అకస్మికముగా మృతి చెందటము రాష్ట్రానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిలు తీర్మానించడమైనది.

4) శ్రీ కోపెల ఆశీర్వాదం, మాజీ కార్పోరేటరు గారు 1987 నుండి 1992 వరకు నగరపాలక సంస్థకు వారు సేవలనందించి, ది.16-08-2018న పరమపదించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలనీ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈ కౌన్సిల్ తీర్మానించడమైనది.

| | |
|---|---|
| 1/317 | ధృవీకరించడమైనది. |
| 2/318 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/319 | తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది. |
| 4/320 | ఆమోదించడమైనది. |
| 5/321 | 75 గజములలోపు వున్న బిట్స్‌ను ప్రభుత్వము వారి వ్యాల్యుయేషన్ ప్రకారము ప్రక్కనే వున్న వారికి కేటాయించుటకు మరియు 75 గజములు పైన వున్న బిట్స్‌ను ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుటకు తీర్మానించటమైనది. |
| 6/322 | వాయిదా వేయడమైనది. |
| 7/323 మరియు 104/420 | సదరు స్థలము కేటాయింపు విషయములో జి.ఓ. నెంబరు: 72 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 8/324 | ఆమోదించడమైనది. |
| 9/325 | ఆమోదించడమైనది. |
| 10/326 | ఆమోదించడమైనది. |
| 11/327 | ఆమోదించడమైనది. |
| 12/328 | ఆమోదించడమైనది. |
| 13/329 | ఆమోదించడమైనది. |
| 14/330 | ఆమోదించడమైనది. |
| 15/331 | ఆమోదించడమైనది. |
| 16/332 | ఆమోదించడమైనది. |
| 17/333 | ఆమోదించడమైనది. |
| 18/334 | ఆమోదించడమైనది. |
| 19/335 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 20/336 | ఆమోదించడమైనది. |
| 21/337 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 22/338 | ఆమోదించడమైనది. |
| 23/339 | ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 24/340 | ఆమోదించడమైనది. |
| 25/341 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 26/342 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 27/343 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 28/344 | ఆమోదించడమైనది. |
| 29/345 మరియు 49/365 | ఈ అంశములో పూర్తి వివరములు పొందుపరచనందున, ఈ అంశమును తిరస్కరించవడమైనది. |
| 30/346 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 31/347 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 32/348 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరటమైనది. |
| 33/349 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 34/350 | ఆమోదించడమైనది. |
| 35/351 | ఆమోదించడమైనది. |
| 36/352 | ఆమోదించడమైనది. |
| 37/353 | ఆమోదించడమైనది. |
| 38/354 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 39/355 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 40/356 | ఆమోదించడమైనది. |
| 41/357 | ఆమోదించడమైనది. |
| 42/358 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 43/359 | దగ్గరలో వున్న బర్మా సీతారామయ్య స్కూలులోనికి మార్చవలసినదిగా కోరటమైనది. |
| 44/360 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 45/361 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 46/362 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 47/363 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది.<br>పై అంశము నందు అంతరాయము కలిగించినందున, YSR CP సభ్యులైన శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, శ్రీమతి షేక్ బీజాన్‌బీ, శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి మరియు శ్రీమతి అవుతు శ్రీశైలజ గార్లను సభాధ్యక్షుల వారు సభ నుండి సస్పెండ్ చేసినారు.<br>పై అంశము నందు YSR CP సభ్యులు: శ్రీ మద్దా శివ శంకర్, శ్రీమతి చోడిశెట్టి సుజాత, శ్రీ చందన సురేష్ మరియు శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి గార్లు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 48/364 | వాయిదా వేయడమైనది. |
| 50/366 | ఆమోదించడమైనది. |
| 51/367 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 52/368 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 53/369 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 54/370 | ఆమోదించడమైనది. |
| 55/371 | పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 56/372 | ఆమోదించడమైనది. |
| 57/373 | ఆమోదించడమైనది. |
| 58/374 | ఆమోదించడమైనది. |
| 59/375 | ఆమోదించడమైనది. |
| 60/376 | ఆమోదించడమైనది. |
| 61/377 | ఆమోదించడమైనది. |
| 62/378 | ఆమోదించడమైనది. |
| 63/379 | ఆమోదించడమైనది. |
| 64/380 | ఆమోదించడమైనది. |
| 65/381 | ఆమోదించడమైనది. |
| 66/382 | ఆమోదించడమైనది. |
| 67/383 | ఆమోదించడమైనది. |
| 68/384 | ఆమోదించడమైనది. |
| 69/385 | ఆమోదించడమైనది. |
| 70/386 | ఆమోదించడమైనది. |
| 71/387 | ఆమోదించడమైనది. |
| 72/388 | ఆమోదించడమైనది. |
| 73/389 | ఆమోదించడమైనది. |
| 74/390 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 75/391 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 76/392 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 77/393 | ఆమోదించడమైనది. |
| 78/394 | ప్రతిపాదన అమలులో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 79/395 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 80/396 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 81/397 | ఆమోదించడమైనది. |
| 82/398 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 83/399 | ఆమోదించడమైనది. |
| 84/400 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 85/401 | ప్రతిపాదన అమలులో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 86/402 | ప్రత్యేక చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 87/403 | ఆమోదించడమైనది. |
| 88/404 | ఆమోదించడమైనది. |
| 89/405 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 90/406 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 91/407 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 92/408 | ఆమోదించడమైనది. |
| 93/409 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 94/410 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 95/411 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 96/412 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 97/413 | సంబంధిత అధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 98/414 | నగరపాలక సంస్థ నియమ నిబంధనలకు లోబడి కేటాయిస్తూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 99/415 | ఆమోదించడమైనది. |
| 100/416 | ఆమోదించడమైనది. |
| 101/417 | ఆమోదించడమైనది. |
| 102/418 | యలమంచిలి బోసుబాబు పేరును కూడా పొందుపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించడమైనది. |
| 103/419 | ఆమోదించడమైనది. |
| 105/421 | ఆమోదించడమైనది. |
| 106/422 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.4.30 ని.లకు సమావేశము ముగిసినది.**

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.